ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 17, జనవరి 2025 16 పేజీలు





# 23న ఎయిర్ పోర్ట్ స్థల పరిశీలనకు బృందం రాక

గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యల పరిశీలన

పాల్వంచ, కొత్తగూడెంలో పలు ప్రాంతాలలో పర్యటన

2వ పేజీలో...



# మాఫియాకు.. పండుగ ఆఫర్

## గేట్లు తెరిచాం... సత్తా చాటుకో అంటున్న అధికారులు

సంపాదించుకో... మమ్మల్ని తృప్తి పరుచు


మాకు అధికారుల అండ ఉంది... అడ్డొస్తే తొక్కేస్తాం

రాత్రులే కాదు... పగలు సైతం మాకు అడ్డెవరు..?

భద్రాచలంలో ఇసుక మాఫియా నోట హెచ్చరికలు

కళ్ళుండి కబోధుల్లా ముడుపులకు దాసోహం అయిన అధికార యంత్రాంగం

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలంలో ఇసుక మాఫియా కోరలు చాపి రాత్రులు, పగలు అనే తేడా లేకుండా ట్రాక్టర్లతో ఆంధ్ర సరిహద్దు నుంచి యద్దేశ్చగా ఇసుకను భద్రాచలంకు తరలించి లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. గతంలో రాత్రి సమయాల్లో రహస్యంగా నాలుగైదు ట్రాక్టర్‌లు నూతన భవనాలు నిర్మించే యజమానులతో ఒప్పందం కుదుర్చుకుని సెలవు దినాల్లో



2వ పేజీలో...

# దాడి..ప్రతిదాడి

పూజర్ కాంకేర్ అటవీ ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్

19 మంది మృతి

మృతుల్లో అగ్రనేతలు..?

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

చర్ల, జనవరి16, ప్రభావవార్త : తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా పూజరికాంకేర్ అటవీ ప్రాంతంలో గురువారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య హోరాహోరీ ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పుల్లో 19 మంది మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణా సరిహద్దుకు కూతవేటు దూరంలో ఉన్న పూజరి కాంకేర్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో ఛత్తీస్‌గఢ్ చెందిన డిఅర్జీ ఎస్టీఫ్ సిఆర్ పిఎఫ్ కోబ్రా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో మావోయిస్టుల రహస్య ప్రాంతాన్ని చుట్టుముట్టిన బలగాలు వారి రాకను గమనించిన మావోలు తప్పించుకునే క్రమంలో భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు.దీంతో భద్రతా బలగాలు సైతం కాల్పులకు దిగారు.ఇరువురి మధ్య హోరాహోరీగా జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా మరికొంత మంది గాయాలపాలైనట్లు తెలిసింది.

2వ పేజీలో...



# ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేత

ఆరోగ్యశ్రీ బిల్లులు విడుదల చేయాలని వైద్యుల డిమాండ్

సమ్మెలో ఆరోగ్యశ్రీ సేవల ఆసుపత్రులు

పండగ అనంతరం ఇబ్బంది పడుతున్న జనం

ఖమ్మం, జనవరి 16 ప్రభాత వార్త: ఆనాటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య శ్రీ సేవలు నేడు అనేక



16వ పేజీలో...

# పద్ధతి మార్చుకోండి... లేకపోతే కఠిన చర్యలు

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించం

వేంసూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



16వ పేజీలో...

# మాఫియాకు పండుగ ఆఫర్

**(మొదటి పేజీ తరువాయి..)**

గుట్టుచప్పుడు కాకుండా ఇసుకను తరలించే వారు. కానీ ఇటీవల కాలంలో అధికారుల అండదండలతో సుమారు భద్రాచలంలో 10 మంది ట్రాక్టర్ యజమానులు ఉదయం 5 గంటలు మొదలుకుని 24 గంటలు ఒక్కొక్క ట్రాక్టర్ పది నుంచి 15 ట్రిప్పులు బహిరంగంగా అక్రమ ఇసుక తరలిస్తూ ఒక్కొక్క ట్రాక్టర్‌కు సుమారు రూ.4వేల నుంచి రూ.5వేల వరకు వసూలు చేస్తున్నారు. భద్రాచలం చెంతనే అత్యంత నాణ్యమైన ఇసుక ఉండి కూడా అధికారుల నిర్లక్ష్యం, నిబంధనలు కారణంగా అతి సాధారణ ధరకు పొందాల్సిన ఇసుకను రహస్యంగా ఇసుక మాఫియా నుంచి పది రెట్లు అధికంగా చెల్లించి గృహ నిర్మాణదారులు కొనుగోలు చేస్తున్నారు. భద్రాచలంలో ఒక్కరోజే రూ.5 నుంచి రూ.6లక్షల విలువ గల అక్రమ ఇసుక మాఫియా చేతులమీదుగా తరలిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఇంతటి అవినీతికి అండదండగా నిలబడ్డ అధికారులు ఎవ్వరూ ..? అని ప్రశ్నిస్తే వారు లేరు ... వీరు లేరు ... అందరూ అధికారులు భాగస్వాములు అనే ప్రచారం ప్రజల్లో నడుస్తుంది.

**-మాఫియాకు పండుగ ఆఫర్**

హలో ... అంబికా ... పండుగొచ్చింది ఖర్చులు పంపు ... గేట్లు తెరిచాం ... నీ సత్తా చాటుకో అంటూ అధికారుల నుంచి పండుగ ఆఫర్‌లు ఇసుక మాఫియా సభ్యులకు ఇచ్చినట్లు ప్రజల్లో బహిరంగ చర్చ జరుగుతోంది. దీనితో గుట్టుచప్పుడుగా చేసే అక్రమ ఇసుక వ్యాపారం బహిరంగంగానే యద్ధేశ్చగా సందులు, గొందుల నుండి జాతీయ రహదారిపైకి చేరింది. యద్ధేశ్చగా ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న గోదావరి ఒడ్డు ఇసుక ర్యాంపు నుండి పదుల సంఖ్యలో నిత్యం యంత్రాలతో లోడింగ్ చేసి పట్టణంలో పలు చోట్ల డంపింగ్ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా గృహ, వ్యాపార సముదాల నిర్మాణాల వద్ద భారీ స్థాయిలో ఇసుక నిల్వలు ఉంచినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా ... ఏ ఒక్క అధికారి అట్టి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌లను అడ్డుకోవడంతో కానీ ... వాళ్ళపై చర్యలు తీసుకోవడం కానీ ... కనిపించిన దాఖలాలు లేవు. అనేకమంది మీడియా సభ్యులు బహిరంగంగా ఇసుక తరలిస్తున్నారని సాక్ష్యాధారాలతో సహా వీడియోలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేసిన అటువైపు కన్నెత్తి చూడడం కానీ, అడ్డుకోవడం కానీ చేసిన దాఖలాలు లేవు. పైగా మేము మూడు ట్రాక్టర్‌లను సీజ్ చేశాం, రెండు ట్రాక్టర్‌లను సీజ్ చేశామని ఎప్పుడైనా ఒప్పందాలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుని భయబ్రాంతులకు గురి చేసి యధాతథంగా ఒప్పందం కొనసాగింపు కొరకే అని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా అధికారులు సెలవుల్లో ఉండడం వలన ఇసుక మాఫియాకు మరింత ఊతం ఇచ్చినట్లు అయ్యింది. భద్రాచలం కేంద్రంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉండి కూడా సమస్యను వారు దృష్టికి వెళ్ళకుండా కింది స్థాయి అధికారులు జాగ్రత్తలు పడుతున్నట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. తక్షణమే ఐటిడిఏ పీవో, ఏఎస్పీ, ఆర్డీవోలు తక్షణమే ఇంత భారీ స్థాయిలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా వైఖరిపై దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**-మాకు అధికారుల అండ ఉంది ... అడ్డొస్తే తొక్కేస్తాం**

సామాన్య వ్యక్తులు వివిధ కారణాల వలన తను ప్రయాణించే వాహనానికి నెంబర్ లేకపోయిన, హెల్మెట్ లేకపోయిన రవాణా శాఖ నిబంధనల ప్రకారం పెనాల్టీలు విధిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. కానీ ఇసుక మాఫియా ట్రాక్టర్‌లకు నెంబర్ కానీ, ఎటువంటి నిబంధనలు కానీ పాటించకుండా అతివేగంతో రాత్రి సమయాల్లో కాలనీ వాసులకు నిద్రలు లేకుండా హోరు హోరు మంటూ శబ్దాలు చేసుకుంటూ విచ్చలవిడిగా తిరుగుతున్నా ఇటు రవాణా శాఖ అధికారులకు కానీ, అటు పోలీసు శాఖ అధికారులకు కానీ కనిపించకపోవడం శోచనీయం. మరీ ముఖ్యంగా స్వయాన రవాణా శాఖ కార్యాలయం మీదుగా ప్రతి ట్రాక్టర్ అక్రమ ఇసుకతో ఎటువంటి వాహన నెంబర్ లేకుండా ప్రయాణిస్తున్నా ... సార్ బిజీ వలన ... లేక మరే కారణం చేతనో అటు వైపు కన్నెత్తి చూడడం లేదంటే ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా రెవెన్యూ శాఖ అధికారులు సైతం ఉదాశీనత చూపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా అధికారులు అండ చూసుకుని ఇసుక మాఫియా ప్రశ్నించే వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ అడ్డు వస్తే ట్రాక్టర్ కింద పెట్టి తొక్కేస్తామని, ఎవరు వస్తారో రండి అంటూ సవాల్ విసురుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారుల తీరును ప్రజాసంఘాలు తూర్పార పడుతున్నాయి. కళ్ళుండి చూడలేని కబోధుల్లా ప్రవర్తిస్తున్నారని, దీని ఆంతర్య ఏమిటని, ముడుపులు తీసుకునే చూసి చూడనట్లు ఉంటున్నారా ..? లేక రాజకీయ పలుకుబడికి తలొగ్గుతున్నారా ...? లేక మాఫియాకు భయపడుతున్నారా ...? అని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

# 23న ఎయిర్ పోర్ట్ స్థల పరిశీలనకు బృందం రాక

**కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:** ఈనెల 20న ఎయిర్ పోర్టు స్థల పరిశీలన కోసం రావాల్సిన కేంద్రబృందం 23వ తేదీన పర్యటిస్తుందని మంత్రి తుమ్మల తెలియచేశారు. నిన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చరవాణిలో కేంద్ర బృంద పర్యటన కోసం చర్యలు తీసుకోవాలని కోరగా, ఈ నెల 23న జిల్లాకి బృందాన్ని పంపించేల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ బృందం పాల్వంచ కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటిస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. కొత్తగూడెం పాల్వంచ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం పలు భూములు గుర్తించామని అక్కడ సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. అంతేకాకుండా ఈ సర్వే కోసం నిధులు కూడా మంజూరయ్యాయని, అలాగే జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి పలు అనువైన ప్రాంతాలను గుర్తించామని, ఆ ప్రాంతాల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా సర్వే వెంటనే చేపట్టాలని కోరారు.

**- 23న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన**

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు



సాధ్యాసాధ్యాల పరిశీలనకు 6గురు సభ్యుల ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందంలో ఏరో ప్లానింగ్ ఇంజనీర్ శ్రీ అబ్దుల్ అజీజ్, అర్కి టెక్ మహ్మద్ సఖీబ్, ఆపరేషన్స్ ఇంజనీర్ ప్రశాంత్ గుప్తా, సి.ఎన్.ఎస్ ఆర్. దివాకర్, ఇంజనీర్ మనీష్ జోన్వాల్, ఎఫ్.పి.డి ప్రవీణ్ ఉన్ని కృష్ణన్ వస్తున్నట్టు తెలిపారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని, వారు కోరిన రెవిన్యూ డిపార్ట్ మెంట్ (భూ సేకరణ), ఫారెస్ట్, వాటర్ రిసోర్సెస్ మరియు ఏవియేషన్ బృందాన్ని వారికి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. వారి పర్యటనలో భాగంగా సదరు బృందానికి వారు కోరిన సమాచారం ఇచ్చేలా సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని, వారి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం సిద్ధం చేయాలని కోరారు.

**- విమానాశ్రయంతో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం పాల్వంచ ప్రాంతాల రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా జిల్లా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంతానికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం సహకరిస్తున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# దాడి.. ప్రతిదాడి

**(మొదటి పేజీ తరువాయి..)**

మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ఇరువురు బలగాలకు గాయాలైనట్లు తెలిస్తుంది.ఇరువురి మధ్య జరిగిన కాల్పుల్లో మావోయిస్టులు భారీగా నష్టపోయారు.గడిచిన నెలరోజుల వ్యవధిలో వరుసగా ఎన్ కౌంటర్లు చోటుచేసుకున్నాయి. ఏడాది కాలంలో భద్రతా బలగాలు జరిపిన దాడిలో సుమారు 220 మావోయిస్టులు మృతిచెందగా అనేక మంది లొంగిపోయారు.మావోయిజాకన్ని రెండేళ్లలో కూకటివేళ్లతో పెకిలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ప్రకటించిన విధంగానే భద్రతా బలగాలు దండకార్యాన్ని జల్లెడ పడుతున్నాయి.ఏడాది కాలంగా మావోయిస్టులపై పట్టు సాదిస్తున్న బలగాలను ఎలాగైనా ఎదురుదెబ్బ తియ్యాలని భావించిన మావోలు ఐఈడీ పేల్చి తొమ్మది మందిని హతమర్చారు.ఈ ఘటనలో ఎనిమిది మంది డిఆర్జీ బలగాలతోపాటు వాహన డ్రైవర్ మృతిచెందిన సంఘటన తెలిసిందే..మావోయిస్టు చర్యలకు ధీటుగా బదులిస్తామని చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి ప్రకటించిన పదిరోజుల్లోనే పూజర్ కాంకేర్ అటవి ప్రాంతంలో గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మందిని హతమర్చడం తీవ్ర చర్చంశనీయం అయ్యింది.అయితే ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతం తెలంగాణా సరిహద్దుకు కూతవేటు దూరం.ఎన్ కౌంటర్ ప్రాంతంలో భారీ మొత్తంలో ఆయుధాలు మందుగుండి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

# సర్వేను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

*మునగాల జనవరి 16 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా సర్వే ప్రక్రియను మండల పరిధిలోని మాధవరం లో అదనపు కలెక్టర్ రాంబాబు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ నిబంధన మేరకు సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి తప్పులు జరగకుండా సర్వే 20వ తారీకు లోగా అన్ని 11 రెవెన్యూ గ్రామాలలో పూర్తి చేయాలన్నారు. 21 నుండి 24 వరకు వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను ను అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించి, తుది జాబితా తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కోదాడ ఆదీవీ సూర్యనారాయణ మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష తహసీల్దార్ వలిగొండ. ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ లీతివీ రాజు, తినివీ భవాని, నాగు, రమ్య, రేష్మ, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## వేగం పుంజుకోని ఎల్ ఆర్ ఎస్ పక్రియ

**కోదాడ, జనవరి 16, ప్రభాతవార్త:**

కోదాడ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధికారన మందకొండిగా సాగుతున్నది. కోదాడ పట్టణం లో నాడు పెద్ద సంఖ్యలో వ్యవసాయం భూము లను నిబంధనలకు విరుద్ధంగా వేలాది ప్లాట్లను ఏర్పాటు చేసి పలువురికి విక్రయించిన్నారు. ప్లాట్ల కొనుగోలుదారులు నిర్మాణాల అనుమతులకు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. నాడు మేజర్ గ్రామ పంచాయితీ గ వున్నా కోదాడ అనంతరం మునిసిపలిటీ గా మారినప్పటికి ఈ తరహా విక్రయలు కొనసాగాయి. దీనితో నిర్మాణాలకు బ్యాంకు వారు ఋణసదుపాయం నిరా కరించటంతో ఇబ్బందులు ఎద్దుర్కొన్నారు. ప్రభుత్వం సదరు ప్లాట్ల క్రమబద్ధీకరణకు అనుమతులు ఇవ్వటం తొ 16480 దరఖాస్తు లు నమోదు చేసుకున్నారు. వీరిలో 4852 దరఖాస్తుదారులు తమ ప్లాట్ల ను ఆన్లైన్ లో నమోదు చేసుకున్నారు. వీరిలో 476 మంది మాత్రమే నిర్దుష్ట నగదును చెల్లించి క్రమంబడికరించుకున్నారు.దీనితో కోదాడ మున్సిపాలిటీ కి 2కోట్ల 44లక్షల ఆదాయ వచ్చింది. మిగిలిన దరఖాస్తులను పరిస్కారచినట్లు ఐతే భారీ మొత్తం వచే అవకాశాలు వున్నా అధికారులు నిర్లక్షయం వహిస్తున్నారని పలువురు పట్టణవాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మునిసిపల్ అధికారులు తగిన విధంగా స్పందించి మునిసిపలిటీ కి అదనపు నిధులు సమాకూర్చిలని పలువురు కోరుతున్నారు.

## అన్నదాశ్రమానికి లక్ష విరాళం.

**కోదాడ జనవరి 16ప్రభాతవార్త**

కోదాడ లోని శనగలరాధ కృష్ణ మానసిక దివ్యాంగుల అన్నదాస్రమానికి పట్టణానికి చెందిన వీరపల్లి వెం కటేశ్వ రావు రు లక్ష రూపాయల విరాళం అందచేశారు. వెంకటేశ్వర్లు సతీమణి రుక్మిణి గృపాకర్ధం నిర్యకులు జగన్మోహన్ రావు కు అందిచారు. అమెరికా లొ స్థిరపడిన వారి కుమారుడు వెంకటేశ్వర్లు దంపతులు స్వాదేశాని వచ్చినా సందర్భంగా వీరలాన్ని అందచేసిన్నట్లు వెంకటసుబ్బారావు తెలిపారు.

# నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ సభ్యురాలి లొంగుబాటు

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



<u>*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*</u>

నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ కేర్లపాల్ (ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దర్బా డివిజనల్ కమిటీ) ఏరియా కమిటీ సభ్యురాలైన కలుము పాముకి జిల్లా పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగింది. కలుము పాముకి 2009 సంవత్సరంలో కేర్లపాల్ ఏరియా కమిటీలోని ములేర్ ఆర్‌పీసీలో మిలీషియా సభ్యురాలిగా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరి 2012 సంవత్సరంలో కేర్లపాల్ ఏరియా కమిటీ సభ్యుడు, ఎల్‌వోఎస్ కమాండర్ అయిన రమేష్ ఆధ్వర్యంలో దళ సభ్యురాలిగా పదోన్నతి పొంది 2015 జూన్ నెల వరకు సింగిల్ షాట్ రీఫిల్‌తో అక్కడ పనిచేసింది. గత కొన్ని రోజులుగా మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరుగుతున్న ఎదురు కాల్పుల ఘటనలు, తాను పనిచేసే ప్రాంతంలో కొత్తగా పోలీస్ క్యాంపుల ఏర్పాటు చేయడంతో పాటు తన ఆరోగ్యం సహకరించకపుటవడం, తమ స్వార్ధ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీని వీడిర పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. గత కొంత కాలంగా లొంగిపోయిన మావోయిస్టు పార్టీ నాయకులు, సభ్యులకు ప్రభుత్వం తరపున జిల్లా పోలీసులు కల్పిస్తున్న సౌకర్యాలకు కూడా ఆకర్షితులై జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితం గడపాలని నిశ్చయించుకొని లొంగిపోవడం జరిగిందని అన్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు, వారి కుటుంబ సభ్యుల ద్వారా కానీ, స్వయంగా కానీ తమ సమీపంలోని పోలీస్ స్టేషన్లు, లేదా జిల్లా ఉన్నతాదికారుల వద్ద కానీ సంప్రదించవచ్చని తెలిపారు. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని చెప్పారు.

## సర్వేను పరిశీలించిన ఆర్డిఓ



<u>*తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త*</u>

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల సర్వేను గురువారం కల్లూరు ఆర్డిఓ ఎల్.రాజేంద్ర గౌడ్ పరిశీలించారు. తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళితో కలిసి అన్నారుగూడెం, తల్లాడలోని వెంచర్లను పరిశీలించారు. వెంచర్ల వద్దకు వెళ్ళి ల్యాండ్ కన్వర్షన్ చేసిన భూములన్నింటికి రైతుబంధు రాకుండా చూడాలని ఆదేశించారు. అలాగే అన్నారుగూడెంలో గృహ నిర్మాణాలకు సంబంధించి



లబ్దిదారుల జాబితాను అధికారుల సర్వే తీరును పరిశీలించారు. అర్హులైన వారిని అధికారులు ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓలు హసీనా, సాయి, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మేళనానికి భారీగా తరలి వెళ్ళిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు

<u>*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*</u>

వచ్చేనెల 7న రాష్ట్ర రాజధాని హైదారాబాద్‌లో నిర్వహిస్తున్న లక్ష డప్పులు...వెయ్యి గొంతుకల మహా సదస్సు విజయవంతం కొరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఏన్కూర్‌లో గురువారం నిర్వహించిన సమ్మేళనానికి కామేపల్లి మండలం నుండి ఎమ్మార్మీఎస్ వ్రేణులు భారీగా తరలివెళ్ళారు.మండల పరిధిలోని పండితాపురం, మద్దులపల్లి, జాస్తిపల్లి, కొత్తలింగాల, సాతానిగూడెం, కామేపల్లి నుండి ఎమ్మార్పీఎస్ శ్రేణులు,విద్యార్థులు, విద్యావంతులు, మహిళలు, యువజనులు వందలాదిగా తరలివెళ్లారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, మామిడాల మోహన్‌రావు,చిప్పలపల్లి రఘుపతి, ఆదెర్ల లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు.పండితాపురం నుండి మద్దులపల్లి మీదుగా ఏన్కూరు వరకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు ప్రదర్శనగా భారీగా తరలివెళ్లారు.తరలివెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు గుండ్ల ఆనందరావు, వెంకన్న, గుడిపాడు ఉపేంద్ర, రాంబాబు, కాకటి రవి,రాజేష్, దుర్గ, సులోచన, మరియమ్మ, ఎంకమ్మ, మాణిక్యం, సావిత్రి, చిప్పలపల్లి సత్యం, కనుగంటి నరేష్, కనిగంటి గోపి, కోట రాంబాబు, కే రవి, ఎం వెంకన్న, భద్రయ్య,గుడిపాటి ఉపేందర్ ఉన్నారు.

## పకడ్బందీగా సర్వే నిర్వహించాలి...



<u>*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*</u>

అర్హులైన వారికి ఈ నెల 26నుండి ప్రభుత్వం 4పథకాలను అందించనుందని మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవీ మధుసూదన్, ఎంపీడీవో జి.రవీందర్,ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు.కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయితీలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే, రేషన్‌కార్డు,వివిధ పథకాల సర్వేను గురువారం నిర్వహించారు.అట్టి సర్వేను వారు క్షేత్రస్దాయిలో పరిశీలించారు.ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు.సర్వే ప్రక్రియను పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.పకడ్బందీగా తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేయాలని కోరారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా లింగాల రెవిన్యూ పరిధిలోని గ్రామాల్లో రైతు భరోసా సర్వేను కూడా పరిశీలించారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సర్వేను క్షేత్రస్దాయిలో పరిశీలించి ధరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో బి.తారాదేవి, మండల పరిషత్ సూపరింటెండెంట్ టి.నరేందర్, ఆర్ఐ సక్రు నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సర్వేను తనిఖీ చేసిన తహాశీల్దార్, ఏవో



<u>*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*</u>

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో నిర్వహిస్తున్న రైతు భరోసా సర్వేను క్షేత్రస్దాయిలో తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఏవో బి.తారాదేవి గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సర్వే నిర్వహణ,సిబ్బంది పనితీరును పరిశీలించి రైతులను సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు.సర్వే సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.అదే విధంగా లింగాల రెవిన్యూ పరిధిలోని గ్రామాల్లో కూడా రైతు భరోసా సర్వేను నిర్వహించారు.ఈ సర్వే కార్యక్రమంలో ఏవో బి.తారాదేవితో పాటు ఆర్ఐ సక్రు నాయక్, ఏఈవో బి.జగదీశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రేషన్ కార్డుల జారీకి సర్వేనే ప్రామాణీకం :




<u>*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*</u>

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేను ప్రామాణికంగా చేసుకొని రేషన్ కార్డులను మంజూరు చేయడం జరుగుతుందని చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియకు 24 మంది వార్డు అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు లేనివారి జాబితా సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా రావడం జరిగిందన్నారు. కేవలం వారి ఇంటికి మాత్రమే సర్వే చేయు సిబ్బంది వెళతారని, పట్టణ ప్రజలు అధికారులకు తగిన సమాచారం అందించి సర్వే కు సహకరించాలని కోరారు. ఈనెల 21వ తేది నుండి 23 వరకు రోజుకు 8 వార్డుల చొప్పున వార్డు సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లబ్ధిదారుల జాబితా ప్రదర్శించి ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరించి తుది జాబితా రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నరు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు పుసులూరి మెహన్‌రావు



<u>*తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త*</u>

మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో ఇటీవల మృతిచెందిన పుసులూరి మోహన్‌రావు సంస్మరణ సభ గురువారం పులి కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, మాదినేని రమేష్‌లు మాట్లాడుతూ పుసులూరి మోహన్‌రావు అనేక కష్టాలతో వ్యవసాయ కూలీగా, రైతుగా అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్నారని ఆ సందర్భంలో ఆయన తన చిన్ననాటి నుంచి కష్టజీవుల కోసం పార్టీ కోసం ఎజెండా చేతపట్టి తన చివరి శ్వాస వరకు సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం పనిచేశారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ప్రజల సమస్యల కోసం ఎర్రజెండా అభివృద్ధి కోసం మనమంతా పనిచేయడమే పుసులూరి మోహన్‌రావు ఆశయానికిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, కళ్యాణపు కృష్ణయ్య, అంజనాపురం మాజీ ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకరరావు, మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కేతినేని చలపతిరావు, సిపిఎం నాయకులు సాయిని ప్రకాష్‌రావు, చల్లా నాగేశ్వరరావు, గండమాల ఆనందరావు, అనుమోలు కృష్ణయ్య, వంగూరి లోకేశ్వరరావు, పాలపాటి సాంబ, పాలపాటి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ తల్లి దీక్ష స్వాములకు అన్నదానం

<u>*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*</u>



తాళ్ళగూడెం గ్రామంలో లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దీక్ష స్వాములకు గురువారం అన్నదానం నిర్వహించారు.నిత్యాన్నదానం లో భాగంగా బానోత్ జయరాం, సంధ్య దంపతులు, కుటుంబీకులు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దీక్ష స్వాములు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయకమిటీ ప్రమాణస్వీకారోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*

మణుగూరు శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయ నూతనకమిటీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నూతన ఆలయకమిటీ అధ్యక్షులుగా కూచిపూడి వెంకటేశ్వర్లు(బాబు)తో పాటు కమిటీ సభ్యులతో ఈవో సుదర్శన్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. నూతనకమిటీ ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అహర్నిశలు కృషిచేయాలన్నారు. శ్రీనీలకంఠేశ్వరుని ఆశీస్సులు ఎల్లపుడూ కమిటీసభ్యులకు



ఉంటాయని అన్నారు. తనవంతు సహాయసహకారాలు ఆలయఅభివృద్ధికి అందజేస్తానన్నారు. తొలుత పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, కమిటీసభ్యులు గోపయ్య, సత్యనారాయణ, రవి, శ్యామల, పద్మ, నాగమణి, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



మణుగూరు మండలంలో గురువారం జిల్లా అడిషనల్ కలెక్టరన వేణుగోపాల్ పర్యటించారు. మండలంలోని గుట్టమల్లారం, కట్టుమల్లారం గ్రామాల్లో రైతుభరోసా సమగ్ర భూసర్వే పనులను పరిశీలించారు. సర్వేలో ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా ఖచ్చితమైన వివరాలు సేకరించాలని, త్వరగతిన సర్వే పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, ఏఈ సత్యనారాయణ, ఆర్ఐలు గోపీ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మణుగూరు శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయకమటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే పాయంకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఆలయకమిటీ సభ్యులు కందిమల్ల రామయ్య, పులి వెంకటేశ్వర్లు, యలమాటి పూర్ణచందర్‌రావు, ఈరెల్లి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టీయూ విలీనసభను విజయవంతం చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*

ఈ నెల 18న కొత్తగూడెంలో జరగనున్న రెండు ఐఎఫ్‌టీయూల విలీనసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలో కాంట్రాక్టు కార్మికులు, డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 18న కొత్తగూడెంలో ఐక్యత ప్రదర్శన అనంతరం సభ ఉంటుందని, ఏరియా నుంచి పెద్దఎత్తున కాంట్రాక్టు కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. తొలుత విలీనసభ ప్రచారపోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్, నల్లా రమేష్, శివరామకృష్ణ, సాంబ, గురుమూర్తి, గోపీ, వెంకటేశ్వర్లు, శ్రీను, నాగరాజు, సారయ్య, రాము, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎంఎస్ ప్లాంటు వర్కర్ల వేతనాలు పెంచాలి

**- సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ అధ్యక్షులు వి.జాన్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంటులో పనిచేస్తున్న వర్కర్ల వేతనాలు పెంచాలని సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) ఏరియా అధ్యక్షులు వి.జాన్ అన్నారు. ఆయన గురువారం ఎస్ఎంఎస్ ప్లాంటు వద్ద జరిగిన ఫిట్‌మీటింగ్‌లో మాట్లాడారు. సింగరేణిలో పనిచేసే అన్నివర్గాల కార్మికులకు ఐఎన్‌టీయూసీతోనే న్యాయం జరుగుతుందని, వేతనాలు పెంచేవరకు అండగా ఉంటామన్నారు. సింగరేణి సంస్థను, కాంట్రాక్టు కార్మికుల హక్కులను కాపాడేవిధంగా ఐఎన్‌టీయూసీ కృషిచేస్తుందన్నారు. టి.వీరభద్రం, బి.రాజలింగు, సతీష్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన సర్వే

*పినపాక ప్రభుతా వార్త, జనవరి 16.*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు నూతన సంక్షేమ పథకాల సర్వే గురువారం మండల వ్యాప్తంగా అధికారులు చేపట్టారు. సర్వేలో ఆయా పథకాల సంబందించిన లబ్ధిదారుల సమాచారాన్ని తీసుకోవడం జరుగుతుంది.సర్వే అనంతరం గ్రామ పంచాయతీలలో గ్రామసభలను నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం జరుగుతుంది. ఇందుకుగాను జనవరి 16 నుంచి 20వ తేదీ వరకు సర్వేను నిర్వహించి,జనవరి 20 నుంచి 24 వరకు గ్రామ సభలను అధికారులు నిర్వహిస్తారు.సర్వేలో ముఖ్య అంశాలు అయిన భూమిలేని నిరుపేదలకు 2023 24 సంవత్సర కాలంలో పనికి ఆహార పథకంలో పనులకు వెళ్లిన లబ్ధిదారుల వివరాలు సేకరిస్తారు.ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదల వివరాలు తీసుకుంటారు,అదేవిదంగా భూమి ఉండి వ్యవసాయ యోగ్యత లేని భూములకు సంబధించిన వివరాలను సర్వేలో తీసుకుంటారు. మండల వ్యాప్తంగా జరిగే సర్వే ప్రక్రియ మండల అధికారుల పర్యవేక్షణలో జరుగుతుంది.స్థానిక ప్రజలు సర్వే ప్రక్రియకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి

*బూర్గంపహాడ్, జనవరి 16,ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో నేషనల్ యూత్ వీక్ ఫీజికల్ ఫిట్నెస్ డే కార్యక్రమం నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ఖమ్మం , భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఖో ఖో, తగ్గా ఆఫ్ వార్, లాంగ్ జంప్, రన్నింగ్ క్రీడలు గురువారం నిర్వహించారు . అంజనాపురం, వేపలగడ్డ,పినపాక యూత్ పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ ఫౌండర్ భూక్య వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత ఫిట్ ఉంటే దేశం ఫిట్ గా ఉంటుంది అలాగే మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని అన్నారు. భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజెషన్ అధ్యక్షులు బానోత్ వెంకటేశ్వర్లు, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ దేవాలయంలో ఘనంగా రాపత్తు సేవ

*భద్రాచలం కల్చరల్ :ప్రభాత వార్త :*



శ్రీ సీతారామచంద్ర స్వామి వారి అధ్యయనోత్సవాల్లో భాగంగా ఈరోజు శ్రీకృష్ణ దేవాలయంలో రాపత్తు మహోత్సవాన్ని వైభవపేతంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ దేవాలయం కమిటీ సభ్యులు స్వామివారిని కళింగ మర్ధన అలంకరణ లో అలంకరించి రాపత్తు మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని లక్ష్మణ సమేతం గా ఆలయము నుండి ఉత్సవమూర్తులను పల్లకిపై కోలాటాల నడుమ ఊరేగింపుగా శ్రీకృష్ణ మంటపానికి తీసుకొని వచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రాల నడుమ స్వామి వారికి దర్బారు సేవ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి రాపత్తు మహోత్సవాన్ని తిలకించి తరించారు. అనంతరం అర్చక స్వాములు స్వామి వారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## ఐటిఐ లో అప్రెంటిస్ మేళా

*బూర్గం పహాడ్ జనవరి 16 ప్రభాతవార్త:*



ఐ.టి.ఐ పాసైన అభ్యర్థులకు జిల్లా పరిధిలోని వివిధ పరిశ్రమలలో అప్రెంటిషిప్ మేళ, ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళ (శిలీవితిలీ) ప్రభుత్వ ఆర్. ఐ. టి. ఐ భద్రాచలం కృష్ణ సాగర్ ఆర్. ఐ.టి.ఐ లలో నిర్వహించనున్నట్లు కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు అందరూ ముందుగా www.apprenticeshipindia.org.in నందు వారి పేరు నమోదు చేసుకొని నకలు కాపిని ఒక బయోడేటా ఫామ్ ను మరియు సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటిషిప్ మేళాకు హాజరు కావాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేట్ ప్రధానాచార్యులు పరిశ్రమల యాజమాన్యాల వారు తమ పరిధిలోని అప్రెంటిషిప్ ఖాళీల వివరాలతో ఈనెల 20 ఉదయం పది గంటలకు ప్రభుత్వ ఆర్. ఐ. టి. ఐ భద్రాచలం ,కృష్ణ సాగర్ నందు హాజరుకావాలని అన్నారు. ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పెండింగ్ పనులను నిర్ధేశిత గడువులోపు పూర్తి చేయాలి

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

భూపాలపల్లి నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను నిర్ధేశిత గడువులోపు పూర్తి చేసి రైతులకు సాగునీరు, త్రాగునీటి అవసరాలను తీర్చాలని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు కోరారు. క్యాంపు కార్యాలయంలో గురువారం ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు నిరంతరం సాగునీరు అందించేందుకు ప్రణాళికలను రూపొందించాలని కోరారు. ఎక్కడైనా పనుల ప్రగతిలో ఆటంకాలు ఉంటే వాటి పరిష్కారంకు అవసరమైన ఎస్టిమెట్‌లను సిద్ధం చేసి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎస్సారెస్పీ డీబీఎం 38, 31, 16 కాలువలతో పాటు అన్ని సాగునీటి కాలువల్లో పెరుకుపోయిన సిల్ట్‌ను తొలగించాలని అధికారులకు ఎంఎల్ఏ ఆదేశాలు జారీ చేశారు.

# అన్ని పార్టీల సహకారంతోనే కొవ్వూరు రైల్వే లైన్ సాధించాం

### ఇదే స్ఫూర్తితో కొండపల్లి చంద్రుగొండ రైల్వే లైను కోసం పోరాటం
### ప్రజా పోరాటంతోనే ఏదైనా సాధించవచ్చు
### కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగ చార్యులు



**చంద్రుగొండ ప్రభాతవార్త**

ఎన్నో ఏళ్ల నాటినుండి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కలలు కన్న కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి ప్రజలు చేసిన పోరాటం ఫలించిందని. అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ లోని కొండపల్లి నుంచి తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం వరకు నూతన రైల్వే లైన్ నిర్మాణం కొరకు మరో అంకురార్పణ కు శ్రీకారం చుట్టడం జరిగిందని కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగ చార్యులు అన్నారు. గురువారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన అఖిలపక్ష నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భద్రాచలం రోడ్ కొవ్వూరు నూతన రైల్వే లైన్ నిర్మాణం కోసం 54 ఏళ్లగా అఖిలపక్ష నాయకులతో కలిసి చేసిన పోరాటం, రెండు రాష్ట్రాల ప్రజల కృషి, నేడు కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి పనులు ప్రారంభించిందన్నారు. ఇది ఏ ఒక్కరి విజయం కాదని ఇది అందరి విజయమన్నారు. ఈ రైల్వే నిర్మాణం కోసం 16 సార్లు ఢిల్లీకి వెళ్లి ఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రులను, ఎంపీలను, కలవడం జరిగిందన్నారు. అయినా కూడా ఫలితం లేకపోవడంతో తానే స్వయంగా కొత్తగూడెం నుంచి కొవ్వూరు వరకు పాదయాత్రకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ పాదయాత్రకు రెండు రాష్ట్రాల ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. దాని ఫలితమే 2014లో తమ ఉద్యమం కేంద్ర ప్రభుత్వంలోని ఎల్లో బుక్కులో ఎంట్రీ అయిందన్నారు. దీని ద్వారానే 2024 లో కొవ్వూరు లైన్ కు నిధులు మంజూరు చేస్తూ జీవోను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ ఉద్యమానికి చంద్రుగొండ లో ఉన్న అన్ని పార్టీల నాయకులు కూడా తనకు సహాయ సహకారాలు అందించడంతోపాటు తన ఉద్యమంలో అడుగులో అడుగై తన వెంట నడిచారన్నారు. అదే స్ఫూర్తితోనే నేడు కొండపల్లి, చంద్రుగొండ, రైల్వే లైన్ నిర్మాణం కొరకు చంద్రుగొండ లోనే మలిదశ పోరాటానికి అంకురార్పణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ రైల్వే లైన్ నిర్మాణం వల్ల ఎంతోమందికి జీవన ఉపాధితో పాటు, 5 రాష్ట్రాలకు ప్రయాణ దూరం తగ్గటంతో ప్రయాణికులకు మేలు జరుగుతుందన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్, కృష్ణ, జిల్లాలోని తిరువూరు, కభంపాడు, ఏ కొండూరు, మైలవరం, తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెనుబల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మండలాల్లో పర్యటించి రైల్వే లైన్ నిర్మాణం గురించి వివరించి అన్ని పార్టీలను కలుపుకొని కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాష్ట్రాల ముఖ్యమంత్రులను, అలాగే ఉపముఖ్యమంత్రులను, మంత్రులను కూడా కలిసి తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరుతామన్నారు. ప్రజలు కూడా తాము చేస్తున్న ప్రయత్నానికి ముందుకు వచ్చి రైల్వే లైన్ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే రైల్వేకు అత్యంత లాభదాయంగా ఉన్న ఈ ప్రాంతంపై రైల్వే అధికారులకు చిన్న చూపు ఉందన్నారు. భద్రాచలం రోడ్ నుంచి డోర్నకల్ వరకు ట్రాకులు సరిగా లేకపోవడంతో రైలు కుదుపులకు గురవుతున్నాయని దీని ద్వారా ప్రయాణికులు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారని ఇప్పటికైనా రైల్వే అధికారులు రైల్వే ట్రాక్ లకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించాలన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు అందరూ పాండురంగ చార్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతి రావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే ఉమర్, బిజెపి జిల్లా నాయకులు బోగి కృష్ణయ్య, ఐ.ఎన్.టి.యుసి నాయకులు బాబా, మల్లెం వెంకటేశ్వర్లు, దొడ్డపనేని శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ విస్తృత పర్యటన





**కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ దమ్మపేట, ములకలపల్లి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా దమ్మపేట మండలం పూసుకుంట, కటుకూరు గ్రామాల కొండరెడ్ల ఆవాసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొండ రెడ్ల జీవన విధానం వారి అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను అక్కడ గిరిజనులతో మాట్లాడి తెలుసుకున్నారు. కొండరెడ్ల అభివృద్ధికి మరియు వారి జీవన స్థితిగతులు మెరుగుపరచడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన పిహెచ్సీలో అందుబాటులో ఉన్న మందులు వివరాలను అక్కడున్న వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీలో రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని ఆదేశించారు. పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు 100శాతం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. మాతా శిశు సంరక్షణ చర్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ములకలపల్లి మండలం రామానుజయపురంలో ఉన్నటువంటి ఇటుకల తయారీ కేంద్రాన్ని, నర్సరీని కలెక్టర్ సందర్శించారు. నర్సరీ లో పెంచుతున్న మొక్కలు వివరాలను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# ప్రభుత్వ పథకాలపై ఇంటింటా సర్వే

**కాటారం, జనవరి 16, ప్రభాతవార్త**

కాటారం మండలం లోని 6 గ్రామపంచాయతీ లలో మేడిపల్లి, మద్దులపల్లి, కాటారం, ధర్మసాగర్, రేగులగూడెం, శంకరంపల్లిలలో కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకముల గురించి ఇంటింటికి టీమ్ మెంబర్స్ తిరిగి ఫీల్డ్ వెరిఫికేషన్ చేశారు. కాటారం గ్రామ పంచాయతీ లోని సబ్ స్టేషన్ పల్లి నందు రేషన్ కార్డులు, రైతు భరోసా ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుండగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడివో అడ్డూరి బాబు, తహసీల్దార్ ఆర్.నాగరాజు, ఏపీడీ , యంపీవో పిల్లి వీరస్వామి, ఏవో ,ఏపీఓ నేరడ వెంకన్న , ఆర్ఐ వెంకన్న , ఏఈఓ లు , పంచాయతీ సెక్రెటరీలు, టీఏలు , రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సింగరేణిలో ఓర్‌మెన్ ప్రమోషన్ పాలసీలో రీజియన్ వైజ్ గా పోస్టింగ్ లను ఇవ్వాలి



**రుద్రంపూర్, జనవరి 16 - ప్రభాతవార్త:**

2016సంవత్సరములో సింగరేణి నిర్వహించిన ఎక్సటర్నల్ రిక్రూట్మెంట్ ద్వారా జె ఎం ఈ టీ లు గా చేరిన ఉద్యోగులు ఓవర్ మెన్ ప్రమోషన్ కోసం ఎదురు చూస్తూ వివిధ ఏరియా లలో ఇప్పటికి సీనియర్ మైనింగ్ సర్దార్ గానే విధులు నిర్వహిస్తున్నారు. గత 9 సంవత్సరాల నుండి వారు పనిచేస్తున్న ఏరియాలలో స్థిరనివాసం ఏర్పర్చుకొని వృద్ధులైన తల్లిదండ్రులతో కలసి జీవిస్తున్నారు. ఈ నెల 23న వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఓవర్ మెన్ ప్రమోషన్ లు ఇవ్వడానికి సింగరేణి సంస్థ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగినది. ఓవర్ మెన్ ప్రమోషన్స్ వెబ్ కౌన్సెలింగ్ ద్వారా కాకుండా సీనియారిటీ ప్రకారం రీజియన్ ల వారీగా పోస్టింగ్ లు ఇవ్వాలని కొత్తగూడెం ఏరియాలో పని చేస్తున్న సీనియర్ మైనింగ్ సర్దార్‌లు ఈ సమస్యపై ఐ ఎన్ టీ యు సిఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్‌కు గురువారం వినతి పత్రము ద్వారా తెలియపరిచారు. ఈ సమస్యపై స్పందించిన ఎండీ రజాక్ ఈ విషయాన్నీ ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జానక్ ప్రసాద్, జి ఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవీకే 5 ఐ ఎన్ టీ యు సి పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, సీనియర్ మైనింగ్ సర్దార్ లు జి. నవీన్, మూడు వెంకటేష్, ఎస్ డి. జుబెర్ పాషా, కె. హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ



**కాటారం, జనవరి 16, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. కాటారం మండలం గుండ్రాత్ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గజ్జెల రామయ్య, కొత్తపల్లి గ్రామంలో పెద్ది లక్ష్మీ లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో వారి వెంట బిఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, ఉపాధ్యక్షులు వూర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, గాలి సదువలి, దామెరకుంట మాజీ ఎంపిటిసి బాసాని రవి, ముల్కలపల్లి శ్రీలక్మి, మేడిగడ్డ దుర్గారావు, కొండపర్తి రవి, మున్నా, జాడి శ్రీశైలం, జిల్లెల శంకర్, అజమీరా దేవా నాయక్, పాగే రజాకార్, శ్రీరాముల రజనీకాంత్, పాగే సమ్మయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన ఆంతోటి



***కొత్తగూడెం టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:***
ఖమ్మం జిల్లాలోని మధిరలో డిప్యూటీ సిఎం క్యాంపు ఆఫీసులో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క్ సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ ఆంతోటి నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. పూల బోకే శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులతో కలిసి డిప్యూటీ సీఎంతో కొద్దిసేపు ముచ్చటించారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం





***కొత్తగూడెం టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:***
లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని సీపీ పీఎన్‌డీటీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్‌పీ చైతన్య అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లు, హాస్పిటల్స్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాధారణ కాన్పులు ఎక్కువ చేఉయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో ఎండీ ఫైజ్ మొహినుద్దీన్ మాట్లాడుతూ... ప్రతీ క్లీనిక్, హాస్పిటల్ అనుమతి లేకుండా స్థాపించకూడదని అన్నారు.

## జిల్లాలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా నడిపించాలి - డీసీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్



***కొత్తగూడెం టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:***
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలన్నింటినీ సక్రమంగా నడిపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కర్‌నాయక్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రాతమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు సమయపాలన పాటించాలని కోరారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాకు ప్రథమ స్థానం తీసుకురావాలన్నారు. అన్ని ప్రోగ్రాం ఆఫీసర్లకు కేటాయించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై శ్రద్ధ తీసుకొని ప్రజలకు మంచి వైద్యాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత, డాక్టర్ బాలాజీ, పీవో సీహెచ్‌ఐ డాక్టర్ చైతన్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో స్పందన, డాక్టర్ మధువరన్‌లు పాల్గొన్నారు.

## రైతు భరోసా సర్వే ప్రారంభం

***మిర్యాలగూడ, జనవరి 16 ప్రభాతవార్త***
రైతులకు పెట్టుబడి సహాయంగా అందించే రైతు భరోసా పథకం అమలులో భాగంగా సాగు యోగ్యం కాని భూముల వివరాలసేకరణకు రెవిన్యూ, వ్యవసాయశాఖ అధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించారు. మండలంలోని5 బృందాల అధ్వర్యంలో 24 రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 20 వరకు క్షేత్రస్థాయిలో సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలసేకరణ నిర్వహిస్తారు.

## లాలు తండాలో సంక్రాంతి సంబరాలు



***లక్ష్మీదేవిపల్లి, జనవరి 16 - ప్రభాతవార్త:***
సంక్రాంతి పండుగ సందర్భంగా లాలు తండాలో సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లక్ష్మీదేవిపల్లి మండలం లాలుతండా గ్రామంలో గురువారం చిన్నారులు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులకు



బహుమతులు అందజేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం బిజెపి పార్టీ, శ్రీగాయత్రి స్కూల్ ఆధ్వర్యంలో కబడ్డీ, కుర్చీలాట నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ అంటే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు జరుపుకునే పండుగ అని, సంక్రాంతి పండుగ ఎంతో ఘనంగా జరుపుకునే మహిళలు చిన్నారులు, ఉల్లాసం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలు, చిన్నారులు ఎంత చక్కగా కబడ్డీ ఆడటం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు కనుమరుగవుతున్నాయని ఇలాంటి ఆటల పోటుగా వలన చిన్నారుల్లో మళ్ళీ క్రీడ పోటీలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకొని గ్రామీణ క్రీడలకు జీవం పోసుకునే అవకాశం ఉంటుందని గాంధీ స్పష్టం చేశారు. అనంతరం చైర్మన్ నాగేశ్వరావు మాట్లాడుతూ... ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల నాకు చాలా సంతోషంగా ఉందని గ్రామీణ ప్రాంతంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గాయత్రి స్కూల్ వైస్ చైర్మన్ శరత్, బిజెపి నాయకులు మాలోత్ మహాలక్ష్మీ, లక్ష్మణ్, దినేష్. రాము. తదితరులు పాల్గొన్నారు

## కులమతాలకతీతంగా జరిపే పండుగ సంక్రాంతి



***పాల్వంచ టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:***
పాత పాల్వంచలోని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఇంటి వద్ద పాల్వంచ ప్రజలు సంక్రాంతి సంబురాలు జరిపారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా బుధవారం అర్థరాత్రి కొత్వాల ఇంటి వద్ద కనుమ వేడుకలు నిర్వహించారు. స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు ఎండీ మస్తాన్ ఖురేషి ఆధ్వర్యంలో కొత్వాలను శాలువా, పులా దండలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, మత సామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... మైనారిటీ నాయకులు మతాలకతీతంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, వేడుకల్లో పాల్గొనడం మత సామరస్యాన్ని చాటుతుందన్నారు. సంక్రాంతి పండుగ ప్రజలందరినీ భోగభాగ్యాలతో, కొత్త వెలుగులు నింపాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో ముస్లిం మైనారిటీ నాయకులు ఎండీ అఖిమ్ ఖురేషి, ఎండీ నాయక్ ఖురేషి, ఎండీ అబ్దుల్ నబీ, ఎండీ సాజిత్, కుక్కలా రవి, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ఇందిరమ్మ ఇళ్ళ సర్వే సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే జారె



***ములకలపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:***
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ములకలపల్లి మండలంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ళ ఇంటింటి సర్వే సరళిని గురువారం పరిశీలించారు. మండలంలో చంద్రుకుంట గ్రామంలో జరుగుతున్న ఇళ్ళ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ జాగ్రత్తగా ప్రతీ ఒక్కరి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ఏ ఒక్కరికి నష్టం జరగకుండా అందేలా చూడాలన్నారు. అలాగే త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల ప్రక్రియ తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సర్వే కొనసాగించాలని అన్నారు. అదే విధంగా నియజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా వారి వారి పరిధిలో జరుగుతున్న సర్వేలలో పొల్గొని ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సర్వే సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట వైద్యశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



***ములకలపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:***
మండల పరిధిలోని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో రోగులకు అందుతున్న సౌకర్యాలు, చికిత్స విధానం, మందుల వివరాలు, ఇతర అంశాలను పరిశీలించారు. వైద్యశాలలో మందులు ఇచ్చు విభాగము వద్దకు వెళ్ళి అక్కడ గల రోగులతో మాట్లాడి అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఫార్మాసిస్ట్‌తో మాట్లాడి మందుల వివరాలు తెలుసుకున్నారు. ఇదే క్రమంలో రోగులకు కొన్ని ఆరోగ్య సలహాలు అందజేశారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ రూమ్, జనరల వార్డ్, ఫార్మసి స్టోర్ రూమ్, డెలివరీ రూమ్‌లను పరిశీలించారు. రోగులకు వైద్య సౌకర్యాలు అందించడంపై మెడికల ఆఫీసర్స్‌కు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్‌లు డాక్టర్ సాయి కళ్యాణ్, డాక్టర కృష్ణ దీపక్ రెడ్డి, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీఈఆర్ క్లబ్‌ను సందర్శించిన ఎస్‌వోటు జీఎం

***కొత్తగూడెం టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:***
సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లోని సిఈఆర్ క్లబ్‌ను ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి డిజిఎం (పర్సనల్)తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రుద్రంపూర్, గౌతంపూర్, పరిసర ప్రాంతాల నివాసం ఉంటున్న ఉద్యోగులకు వారి కుటుంబ ఫంక్షన్స్ చేసుకొనుటకు వీలుగా ఉన్నటువంటి గౌతంపూర్ కమిటీ హాల్, రామవరం కమ్యూనిటీ హాల్ తోపాటు సిఈఆర్ క్లబ్‌ను కూడా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్ ) బి. శివ కేశవరావు, జీకే ఓసి సంక్షేమాధికారి ఖలీల్, సివిల్ సూపర్వైజర్, సిఈఆర్ క్లబ్ కేర్ టేకర్

## స్మశాన వాటిక స్థలం సర్వేజిల్లా అధికారి నేతృత్వంలో హద్దులు



*మధిర జనవరి 16 ప్రభాతవార్త*

మధిర పట్టణంలోని హిందూ స్మశాన వాటిక పరిధిలో ఉన్న 10.20 ఎకరాల స్థలాన్ని గుర్తించే సర్వేను గురువారం నిర్వహించారు. 424 సర్వే నెంబర్లో ఉన్న ఈ స్థలం ఆక్రమణలకు గురికావడంతో పాటు అనేక కట్టడాలు రియల్ ఎస్టేట్ వ్యాపారం తదితర అంశాలకు ఈ భూమి కేంద్ర బిందువుగా మారింది. హిందూ స్మశాన వాటిక స్థలంతో పాటు శ్రీ మహా మృత్యుంజయ స్వామి ఆలయానికి ఉన్న 12 ఎకరాల భూమి తో పాటు ఈ ప్రాంతంలో నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలానికి సంబంధించి నెలకొన్న ఆక్రమణల వివాదంపై "ప్రభాతవార్త" తోపాటు ఇతర మీడియా లలో వచ్చిన కథనాలకు, రాజకీయ పార్టీలు కౌన్సిలర్లు చేసిన ఫిర్యాదులు తీర్మానాలకు స్పందించిన జిల్లా కలెక్టర్ స్మశాన వాటిక స్థలం సర్వేకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు జిల్లా సర్వే అధికారి వెంకట్రావు నేతృత్వంలో స్థానిక తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు, సర్వేయర్ రెవిన్యూ ఆర్ ఐ మున్సిపల్ యంత్రాంగం సంయుక్తంగా సర్వేలను చేపట్టింది. సర్వే విభాగం వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా టిఫేన్ తోపాటు స్థానిక రెవెన్యూ, మున్సిపాలిటీ వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి పూర్వపు మ్యాప్ ఆధారంగా సరిహద్దులను నిర్ణయించినట్లు జిల్లా సర్వే అధికారులు తెలిపారు. తమ వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా పూర్తిస్థాయిలో పారదర్శకంగా సరిహద్దులను నిర్ణయించి పంచనామా చేసి పూర్తిస్థాయి నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేయనున్నట్లు డిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. తమ సర్వేలో స్కూల్ భవనాలు ఇతర కట్టడాలు గృహ నిర్మాణాలు 424 సర్వే పరిధిలో ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఇలా ఉండగా కేవలం స్మశాన స్థల నిర్దేశ సర్వే మాత్రమే ప్రస్తుతం కొనసాగిందని, మృత్యుంజయ స్వామి ఆలయ భూమిని, ఈ ప్రాంతంలో ఉండాల్సిన నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించే చర్యలు చేపట్టాలని స్థానికులు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పలుమార్లు స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేసిన నివేదికలను బుట్ట దాఖలు చేసిన క్రమంలో ప్రస్తుతం నిర్వహించిన సర్వే ఆధారంగా అక్రమ కట్టడాలను నిర్మాణాలను తక్షణమే తొలగించే చర్యలకు అధికారుల ఆదేశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సర్వే కార్యక్రమంలో ఆర్ఐ భాను ప్రసాద్, సర్వేయర్ ఉషారాణి, పలువురు రెవెన్యూ సర్వే యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఎస్సైగా తమాషా రెడ్డి

*కాళేశ్వరం, జనవరి 16, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ఎస్సైగా జి.తమాషా రెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఇటీవల జిల్లాలోని నలుగురు ఎస్సై లను బదిలీ చేసిన విధితమే. ఇందులో భాగంగా పలిమెల ఎస్సైగా విధులు నిర్వర్తించిన



తమాషా రెడ్డి కాళేశ్వరంకు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై తమాషా రెడ్డి మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని అన్నారు. నిషేధిత వ్యాపారం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. సీసి కెమెరాల తోనే నేరాల నియంత్రణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ పిర్యాదుల పట్ల నేరుగా వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎలాంటి పైరవీలకు తావు లేదని అన్నారు. రాబోయే సరస్వతి పుష్కరాల ఏర్పాట్లకు పోలీస్ బందోబస్తే మధ్య చెప్పట్టడం జరుగుతుందని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అబ్బూరి సర్కిల్ పేరు తొలగించిన అధికారులు

### నిరసనగా డిప్యూటీ సీఎం దిష్టిబొమ్మ దహనం

### సంఘీభావం ప్రకటించిన బిజెపి నేత కొండపల్లి



*మధిర జనవరి 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఆత్కూరు గ్రామ రింగ్ రోడ్ లో అబ్బూరి సర్కిల్ పేరిట కొనసాగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ రాంబాబు ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది గురువారం తొలగించారు. బుధవారమే ఈ చర్యలను పూర్తి చేయాల్సిన ఆదేశాలతో సర్కిల్ కు చేరుకున్న రెవిన్యూ పోలీస్ యంత్రాంగానికి గ్రామ మాజీ సర్పంచ్ అబ్బూరి రామకృష్ణ సతీమణి సంధ్యారాణి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఒకరోజు సమయం ఇస్తే తామే స్వచ్ఛందంగా తొలగిస్తామని కోరారు. గురువారం మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయకపోవడంతో తిరిగి తాసిల్దార్ ఆధ్వర్యంలో సర్కిల్లో ఏర్పాటు చేసిన పేర్లను సంబంధిత ఇతరత్రా లను తొలగించారు. ఇదిలా ఉండగా గురువారం సాయంత్రం మాజీ సర్పంచ్ సంధ్యారాణి నేతృత్వంలో గ్రామస్తులు సర్కిల్ వద్దకు చేరుకొని నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. సందర్భంగా డిప్యూటీ సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారనీ, ఇలాంటి చర్యలు ఆయన స్థాయికి సరి అయినవి కావని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. బొగ్గుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, అబ్బూరి సర్కిల్ పేరుతో ఉన్న ఏర్పాట్లను తొలగించడం రాజకీయ కక్ష సాధింపు లో భాగమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సంధ్యారాణి మద్దతుదారులు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలి



*బోనకల్: ప్రభాతవార్త,*

,ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సహాయ కార్యదర్శి జక్కుల రామారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని సర్వేలో పేర్లు నమోదు కాలేదని, కేవలం వారి తల్లిదండ్రుల రేషన్ కార్డులలో పేర్లు తొలగించుకున్న వారివే ఉన్నాయని అన్నారు. వివాహం జరిగి పేర్లు తొలగించుకున్న వారికే రేషనన్ కార్డులు సర్వే చేయడం అమానుషమని అన్నారు. వివాహం చేసుకున్న నూతన దంపతులు నేటికి ఐదేళ్లు నుండి పదేళ్లు గడుస్తున్నా నేటికి రేషన్ కార్డులు అందలేదని అవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తుదారులకు సర్వేలో పేర్లు నమోదులో ఉన్నవారికి సగానికి సగం మాత్రమే ఉన్నాయని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులు మంజూరు చేయలేదని , ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి కోర్రీలు పెట్టకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. లేని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మిర్చి క్వింటాళ్ల కు రూ.20 వేల ధర నిర్ణయం చేసి ప్రభుత్వ సంస్థ నాఫెడ్ కొనుగోలు చేయాలి ..



*బోనకల్. ప్రభాతవార్త,,*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు నిర్ణయం చేసి కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి తూళ్లూరు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ే లక్ష్మీపురం లో సంఘం బృందం మిర్చి తోటలను గురువారం పరిశీలించారు. ధరల స్థిరీకరణ పథకం ద్వారా రాష్ట్రంలో పండించిన మిర్చి జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సమాఖ్య( నాఫెడ్) ద్వారా కొనుగోలు చేయాలని దేశవ్యాప్తంగా గత రెండు వరస సీజన్లో మిర్చి క్వింటాళ్ల కు ఇరవై మూడు వేల నుంచి 13,14 వేల రూపాయలు ధర పడిపోయి మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారున్నారు. ఖమ్మం జిల్లాలో లక్షల క్వింటాళ్ల మిర్చి కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వ ఉందన్నారు. గత సంవత్సరం ఎకరం విస్తీర్ణంలో మిర్చి సాగు చేసి ఇరవై క్వింటాళ్ల దిగుబడి సాధించిన రైతు ధర తగ్గుదల వల్ల సుమారు ఒక లక్ష ఏబై వేల రూపాయలు నష్టం వాటిల్లిందన్నారు. మూడు ఎకరాల సాగు ఉంటే ఐదు లక్షల రూపాయలు పైన నష్టం వాటిల్లిందన్నారు. మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు ధర స్థిరీకరణ చేయాల్సిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పైన ఉందన్నారు. ఇప్పటికే వైరస్ వల్ల మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అధిక పెట్టుబడులు పెట్టి ఆరకోర దిగుబడులు సాధించినా, ధరలు లేకుండా పోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. నాఫెడ్ ద్వారా సేకరణకు నోడల్ ఏజెన్సీగా మార్క్ ఫె డ్ నియామకం చేసి కొనుగోళ్ల ప్రారంభం చేసి మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు. అవసరమైన చొరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీకోసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు కొమ్మినేని నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు గుడ్డురి ఉమ, మాజీ ఎంపిటిసి పత్తి రాధా కృష్ణ , రైతు సంఘం నాయకులు గుడ్డురి వెంకట నర్సయ్య, గుగులోత్ నరేష్, రామకృష్ణ, రైతులు, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

*ముదిగొండ ప్రభాత వార్త:*



ప్రతి వహనదారుడు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చుఅని ఎస్సై అనంతరాములు అన్నారు. ప్రధాన సెంటర్లలో వాహన దారులకు ఏర్పాటు చేసిన అవగహన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాల న్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్ధదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని, ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. హెల్మెట్ ధరించిన వాహనదారులని పోలీస్ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఎస్డి అబ్దుల్ ఖలీక్, సూర్యనారాయణ సిబ్బంది లక్ష్మణ్ నాయక్, గోపి, రాజు, చిన్నా, వహనదారులు పాల్గొన్నారు.




# రేపు ఉచిత కంటి పరీక్ష శిబిరం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం లో (భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా) వరంగల్ శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆ సంఘ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కంటి పరీక్షలలో కేటరాక్టు కలిగినటువంటి వారిని వరంగల్ ఆసుపత్రి వారి సొంత వాహనములలో వరంగల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని, అంతేకాక వారికి ఉచిత మందులు, ఉచిత భోజన వసతి సౌకర్యము కల్పిస్తారని, కావున ఈ శిబిరమునకు వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకుని రావాల్సిందిగా కోరారు. అదేవిధంగా హెల్త్ కార్డు కలిగిన పోలీసులు, జర్నలిస్టులు మరియు హెల్త్ కార్డు పై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులు కూడా (హెల్త్ కార్డు కలిగిన) అర్హులేని, మరియు ఉచిత పరీక్షలకు మాత్రమే తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు అర్హులు తెలియజేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి. కృష్ణమూర్తి ఉన్నారు.

# వాలీబాల్ టోర్నీ విజేత కొత్తమారేడుబాక

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం లోని అచ్యుతాపురం గ్రామంలో సోయం నవీన్ కుమార్ మెమోరియల్ రెండు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆద్వర్యం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు నిర్వహణలో జరిగాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ క్రీడలలో ఫైనల్ పోటీలలో కొత్త మారడు బాక, చిన బండిరేవు జట్లు హోరాహోరీగా పోటీ పడగా మూడు సెట్ల ఫైనల్ మ్యాచ్‌లో కె.మారోడుబాక జట్టు, బండిరేవు జట్టు పై 21 సెట్ల తేడాతో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మ్యాచ్ నిర్వహణను తిలకించి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో ఆడాలని, క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని తెలిపారు. యువత నైపుణ్యాల పై దృష్టి పెట్టాలని, ఎటువంటి దురలవాట్లకు బానిసకాకుండా చక్కగా ఉండాలని సూచించారు. ఈ పోటీలకు మొదటి బహుమతిని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు ఏ.జే.ప్రభాకర్ రూ.15116లు సమర్పించగా, రెండవ బహుమతిని ములకపాడుకు చెందిన రాంసాయి ఆగ్రోస్, శ్రీ అక్కిన వీర బాబు రూ.7516లు సమర్పించారు. వారికీ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. మ్యాచ్ రైఫరీలు గా గట్టుపల్లి పూర్ణ చందర్ రావు, సోయం బాలకృష్ణ, ముక్తి జనార్ధన్, , మల్లికార్జున్ లు వ్యవహరించారు. బహుమతుల ప్రధాన కార్యక్రమం లో ఏవీఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు , గ్రామ మాజీ సర్పంచ్ తెల్లం కృష్ణ వేణి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ రిటైర్డు ఉద్యోగి, మాజి సర్పంచ్ గట్టుపల్లీ నాగేశ్వర్ రావు, బుటారి నాగమణి , సోయాం పెంటయ్య, మిచ్చ దుర్గారావు, తెల్లం దర్మయ్య, గట్టుపల్లి రాం ప్రసాద్, శేషగిరి , సోయం నరసింహ రావు, భద్రం , సంతోష్ , శివాజీ, దినేష్, శ్యామ్ సుందర్, కుంజా రవి తదితరులు పాల్గొన్నారు.



# తుదిదశకు కి చేరిన యూసుఫ్ కప్

## నేడు సెమీఫైనల్స్

*బూర్గంపహాడ్, జనవరి 16,ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 17 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచలు సెమీఫైనల్స్ కు చేరాయి నేడు 2 సెమీ ఫైనల్స్ మ్యాచులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు గురువారం మొదటి క్వార్టర్ ఫైనల్ మ్యాచులో టాస్ ఓడిపోయి బ్యాటింగ్ చేసిన స్కై లెవెన్ బూర్గంపాడు జట్టు 12 ఓవర్లకు గాను 5 వికెట్ల నష్టానికి 74 పరుగులు చేసింది 75 పరుగుల విజయ లక్ష్యంతో చాటింగ్ చేసిన మనీ ఎలెవన్ జట్టు 11.4 ఓవర్ లలో ఐదు వికెట్ల నష్టపోయి 75 పరుగులు చేసి విజయం సాధించింది బ్యాటింగ్ లో 16 పరుగులు చేసి బౌలింగ్ లో 2 వికెట్లు తీసిన మనీ ఎలెవన్ ఆటగాడు సిద్దు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గెలుచుకున్నాడు రెండవ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసినటువంటి గుంటుపల్లి 11 




సారపాక జట్టు నిర్ణీత 12 ఓవర్లకు గాను 7 వికెట్ల నష్టానికి 113 భారీ పరుగులు చేసింది 114 పరుగుల విజయ లక్ష్యం తో బ్యాటింగ్ అనిల్ ఎలెవన్ భద్రాచలం జట్టు చేజింగ్ లో 12 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసి ఓటమి చెందింది బ్యాటింగ్లో 18 బంతుల్లో 33 పరుగులు చేసిన భద్రాచలం ప్లేయర్ భరత్ మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు మూడవ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేసిన ఫరీద్ లేవన్ కొత్తగూడెం జట్టు నిర్ణీత 12 ఓవర్ గాను 85 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది 86 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన న్యూస్ స్టార్స్ కొత్తగూడెం జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు నష్ట పోయి 82 పరుగులు చేసి ఓటమి చెందింది బ్యాటింగ్లో 17 పరుగులు చేసి బౌలింగ్లో 2 వికెట్లు తీసిన కొత్తగూడెం నాగేంద్ర మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు

# క్రికెట్ టోర్నమెంట్ విజేత సింగవరం జట్టు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని సింగవరం పంచాయతీలో క్రీడాకారులకు సింగవరం గ్రామం వద్ద శ్రీ కల్లూరి రామచంద్రయ్య మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం నుంచి గురువారం వరకు రెండు రోజులు నిర్వహించగా, టోర్నమెంట్ ఫైనల్ విజేత సింగవరం టిమ్ మొదటి బహుమతి రూ.3వేలు,రెండవ స్థానంలో నిలిచిన సింగవరం ఏ టిమ్ కి రెండవ బహుమతి రూ.2వేలు, టోర్నమెంట్ చైర్మన్ కల్లూరి వెంకటేశ్వర్లు ( రెవెన్యూ ఇన్స్పెక్టర్ దుమ్ముగూడెం) అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీప రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు, టోర్నమెంట్ కమిటీ సభ్యులు కల్లూరి బొర్రయ్య ,భద్రయ్య, కల్లూరు శివ కిషోర్, ఉమా కిషోర్, వర్షా వెంకటేష్, నూప చిట్టిబాబు, పాయం గుట్టయ్య, ముర్రం రాజశేఖర్, పాయం గంగరాజు, ఉయిక రాంబాబు, విజయ, సోయం దేశిక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇస్కాన్ ఆధ్వర్యంలో ప్రవచనములు

## నేటి నుండిశ్రీమాన్ ప్రణవానంద ప్రభు ప్రవచనాలు

*భద్రాచలం కల్చరర్ ప్రభాతవార్త:*

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ప్రవచన కార్యక్రమములను ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు శ్రీమాన్ ప్రణవానంద ప్రభు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు . స్థానిక భద్రాచలం శ్రీ సీతరామ కమ్మ సేవా సమితి, గ్రాండ్ కాకతీయ రెసిడెన్సిలో నేటి నుండి ఈనెల 20వ తారీకు వరకు ఇస్కాన్ అదిలాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీమాన్ ప్రణవానంద ప్రభు ప్రవచన కార్యక్రమములు ఘనంగా నిర్వహించినట్లు తెలియజేశారు. నేడు ఉదయం సుందరకాండ హోమం ప్రారంభం సాయంత్రం 5:30 నిమిషాలకు సుందరకాండ ప్రవచనం, శనివారం ఉదయం 11 గంటలకు 108 కలశాభిషేకం, ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మహా పూర్ణ హోమం, సాయంత్రం 5: 30 నిమిషాలకు అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ రాముల కల్యాణ మహోత్సవం, 20వ తారీకు సోమవారం మధ్యాహ్నం 12: 30 నిమిషాలకు శ్రీ సీతారాముల పట్టాభిషేకం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5: 30 నిమిషాలకు శ్రీమాన్ ప్రణవానంద దాస ప్రభువు చే ప్రవచనం కార్యక్రమం నిర్వహించబడునని ఇట్టి కార్యక్రమమునకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారి కృపకు బాధ్యులు కాగలరని తెలియజేశారు.

# రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

## -ఎంవీఐ పుల్లయ్య

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు తీవ్రమవుతున్నాయని, ప్రతి ఒక్కరు రోడ్డుప్రమాదాల నివారణలో చైతన్యవంతులుగా పాల్గొనడం అత్యంత అవసరమని, ముఖ్యంగా రాత్రి వేళల్లో రిఫ్లెక్టివ్ టేపుల వినియోగం వలన ప్రమాదాలను భారీగా తగ్గించవచ్చుననిభద్రాచలం మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. గురువారం భద్రాచలం యూనిట్ ఆఫీస్ ఆధ్వర్యంలో కూనవరం రోడ్డులో రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనాలకు రిఫ్లెక్టివ్ టేపులు అమర్చడం ద్వారా రాత్రి వేళల్లో వాహనాలు కనిపించడంలో మెరుగుదల సాధించి, ప్రమాదాల సంభావ్యతను తగ్గించవచ్చని సందేశం అందించారు. రిఫ్లెక్టివ్ టేపులు వాహనాలను రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించేటట్లు చేస్తాయని, ఇది వాహనదారులు,



పాదచారులకు భద్రతను పెంచుతుందని, ప్రమాదాలనివారణకు సహాయపడుతుందని, రోడ్డు దృశ్యమానతను మెరుగుపరుస్తుందని, పాదచారులకూ వాహనదారులకూ గమనించగల అవకాశం కల్పిస్తుందని తెలియజేశారు. బస్సులు, ట్రక్కులు, ఆటోలు,కారులు, ట్రాక్టర్లు బైకులు వంటి వాహనాల వెనుక, ముందు భాగం లోను, ఇరువైపులా రిఫ్లెక్టివ్ టేపులు తప్పనిసరిగా అమర్చాలని,రాత్రి సమయంలో ప్రయాణించే వాహనాలు అనివార్యంగా రిఫ్లెక్టివ్ టేపులను కలిగి ఉండాలనిఈ సందర్భంగా వెంకట పుల్లయ్య అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతపై చైతన్యవంతులుగా ఉండాలని, రిఫ్లెక్టివ్ టేపుల వినియోగం విషయంలో కొందరికి కొంత ఇబ్బంది అనిపించినప్పటికీ, దీని ప్రభావం గొప్పదని, ఇది అనేక ప్రాణాలను కాపాడగలదని అన్నారు.






# అగ్ని ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు

**రూ. 100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు**

**మద్దులపల్లి మార్కెట్‌తో ఖమ్మం మార్కెట్ పై తగ్గిన ఒత్తిడి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధిఖమ్మం,

వ్యవసాయ మార్కెట్లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని, దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు. ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని, 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వ ల్ల ప్రమాద నష్టం తగ్గిందని మంత్రి తెలిపారు.



భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ,సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులకు సూచించారు . ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని, మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో వెయ్యి కోట్లు గాని, రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్ లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని, రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధంగా, ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు. నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలంలోపు మార్కెట్ కు స్వరూపం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ, నూతన చైర్మన్ ఎల్ల గర్ల హనుమంతరావు, వైస్ చైర్మన్, తల్లాడ రామారావు, ర్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ట్రేడర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ.. చలో హైదరాబాద్

**మందకృష్ణ మాదిగ పిలుపు**

**లక్ష డప్పులు వేయి గొంతుల పాటల సిడి ని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ**

**ఖమ్మంలోని ఎన్ 7 స్టూడియోస్‌లో అట్ట హసంగా సిడి ఆవిష్కరణ వేడుకలు**

ఖమ్మం జనవరి 16, ప్రభాత వార్త :

వచ్చే నెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రూపొందించిన పాటల సిడి ని ఎమ్మార్పీఎస్



వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ ఆశాజ్యోతి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరణ చేశారు. ఖమ్మం లోని మామిళ్లగూడెం ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో ఉన్న ఎన్ 7 స్టూడియోస్ లో ఈ పాటల సిడి ని ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న తో కలిసి మంద కృష్ణ మాదిగ అట్ట హసంగా గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు... వేల గొంతు కుల కార్యక్రమం కానీ విని ఎరుగని రీతిలో జరగబోతుందని, ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు, మేధావులు సబండవర్గాలు తరలిరాబోతున్నాయని తెలిపారు. ఎస్సీల న్యాయబద్ధమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఫిబ్రవరి 7 న లక్షలదిగా హైదరాబాద్ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ఎన్ 7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ ఆధ్వర్యంలో 20 పాటలతో సిడి ని రూపొందించడం అభినందనీయమని అన్నారు. ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న, గిద్దే గళం గిద్దె రామ నర్సయ్య, ఎన్7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ, మ్యూజిక్ డైరెక్టర్ బొమ్మెర అరవింద్, వినయ్, బలరాం, దగ్గుపాటి రమా దేవి, సినిమాటిక్ శ్యామ్, సినిమా డైరెక్టర్ సాయి, సింగర్ అక్బర్, రచయిత కొమ్ము రవి, టెక్నీకల్ టీమ్ వాసు, కిరణ్, ప్రసాద్, శ్రావణ్, సందీప్, ముష్టికుంట్ల ప్రవీణ్, జాక్సన్ పలువురు జర్నలిస్టులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలి

**ఐటిడిఏ పిఓ బి రాహుల్**

సారపాక, జనవరి 16 ,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాల వారినీ గుర్తించి అందరికీ అందేలా సంబంధిత రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సారపాక గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం సారపాక గ్రామపంచాయతీ లోనీ పాత సారపాక, కండక్టర్స్ కాలనీ లోని ప్రజా పాలనలో ఈ నాలుగు పథకాల కోసం దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారుల జాబితా ప్రకారము ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న నిరుపేద కుటుంబాల వారి ఇండ్లకు వెళ్లి రేషన్ కార్డులు సర్వే చేసే సమయంలో ఖచ్చితమైన నిబంధనలు ప్రకారము ఇంటి యజమానులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్న తర్వాతనే పూర్తిస్థాయిలో వారు వివరాలు పొందుపరచాలన్నారు. రేషన్ కార్డు ఒకే వ్యక్తికి ఒకచోట మాత్రమే ఉండాలని



పేర్కొన్నారు .పేదలలో అత్యంత అర్హులైన భూమిలేని వ్యక్తులు, వితంతువులు లేదా ఒంటరి మహిళ నేతృత్వంలోని గృహాలు, ప్రాణాంతక అనారోగ్యంతో ఉన్న కుటుంబాలు, హెచ్ఐవి రోగులు, కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు తప్పనిసరిగా గుర్తించాలని అన్నారు. అనంతరం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. వ్యవసాయ శాఖ ఏవో శంకర్, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం సెక్రటరీ బాలయ్య, ఏ ఎస్ ఓ ప్రదీప్, సారపాక ఈవో మహేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 26 పురస్కరించుకొని ఖమ్మం కోర్టులో క్రీడా పోటిలు

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త

ఖమ్మం కోర్టులో జనవరి 26 ను పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో న్యాయవాదుల కు క్రీడా పోటీ లను జనవరి 18 నుండి జనవరి 24 వరకు జరగుతాయని ఖమ్మం బార్ అసోసియేషన్ క్రీడల కార్యదర్శి ఏ. యుగందర్ తెలిపారు. జనవరి 18 న చెస్ పోటిలు, జనవరి 19 న క్రికెట్ పోటీ లు జనవరి 20 న షెటిల్ పోటిలు, జనవరి 21 న వాలిబాల్ పోటిలు, జనవరి 22 న అథ్లెటిక్స్ జనవరి 23 న కబాడీ పోటిలు, జనవరి 24 న పాటల పోటిలు ను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# మైనారిటీస్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చేరుటకు దరఖాస్తు చేయాలి

**జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ**

ఖమ్మం, జనవరి 16, ప్రభాత వార్త :

తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా లోని ఏడు తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చేరుటకు ఆన్లైన్ లో దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ జనవరి 18 నుండి మొదలై ఫిబ్రవరి 28 వరకు ముగియనున్నదని, 5వ, 6వ, 7వ, 8వ తరగతులలో పాఠశాలల యందు, ఇంటర్మీడియేట్ లో కళాశాలల యందు చేరగోరు అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు www.tmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ నందు తమ దరఖాస్తు వివరాలు నమోదు చేసుకోవాలని, ఇందులో 75శాతం మైనారిటీస్ (ముస్లిమ్స్, క్రిస్టియన్స్, పార్సిస్, జైన్స్, సిక్కులు, బుద్ధిస్టు), 25 శాతం నాన్ మైనారిటీస్ (ఎస్.సి, ఎస్.టి, బి.సి ఓసి) ల కొరకు సీట్లు రిజర్వు చేయబడినట్లు, ప్రతి క్యాటగిరిలో అనాథలు, వికలాంగులు, వితంతువుల, సైనిక ఉద్యోగ/ విశ్రాంత ఉద్యోగుల పిల్లలకు 3 శాతం రిజర్వు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ప్రిన్సిపల్స్, మైనారిటీ గురుకుల పాఠశాలలు వారిని సంప్రదించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 48వ డివిజన్లో రేషన్ కార్డుల లబ్దిదారుల సర్వే

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 16 ప్రభాత వార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం నిరుపేద కుటుంబాల రేషన్ కార్డుల జారి ప్రక్రియలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ అధికారులు అర్హులైన లబ్ధిదారుల సర్వేను డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ పర్యవేక్షణలో గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ సర్వే నిమిత్తం అధికారులు మాట్లాడుతూ సర్వే పారదర్శకంగా ఎటువంటి అపోహలకు గురికాకుండా అర్హులైన లబ్ధిదారులకు తగు సమాచారాన్ని ఇచ్చి వారి ఇంటి వద్దనే పూర్తి సమాచారాన్ని సేకరిస్తామని లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందావలసిన అవసరం లేదని తెలియజేస్తూ ఈ సర్వే కార్యక్రమానికి ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు, ఎక్స్ కౌన్సిలర్ వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, మైనారిటీ నాయకులు బాబా, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, తోకల ప్రభాకర్ గుత్తి నవీన్, బాబి నిమ్మల నవీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కనిపెంచితే కాదంటున్నాడు..!



**పెరిగి పెద్దయి తండ్రి గుండెల పై తన్నుతున్నాడు**

**ఆస్తి మొత్తం కాజేసి, తండ్రిని ఇంటి నుండి వెళ్లగొట్టిన వైనం..**

**చేసేది లేక పోలీసులను ఆశ్రయించిన వృద్ధుడు**

**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో ఘటన**

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:**

కనిపెంచిన కన్న తండ్రిని ప్రబుద్ధుడు ఇప్పుడు కాదంటున్నాడు తల్లి నవమాసాలు మోసి పెంచితే తండ్రి పెరిగి పెద్దయి ప్రయోజకుడు అయ్యేవరకు తన భుజస్కందాలపై పెట్టుకుని ముందుకు నడిపిస్తారు అలాంటి తండ్రిని ఆస్తి మొత్తం కాజేసిన తర్వాత తన బాగోవులు చూడనంటూ ఇంట్లో నుండి బయటకు వెళ్లగొట్టాడు చివరకు తన నానమ్మ మృతి చెంది అంత్యక్రియలు చేసేందుకు కూడా ఇంట్లోకి రానివ్వకుండా తన కర్కశాన్ని చూసి ఇంటి ముందు నుండే కార్యక్రమాలను చేసుకు వెళ్లాలని బెదిరింపు చర్యలకు పాల్పడ్డాడు దీంతో చేసేదేమీ లేక మూడు సంవత్సరాల క్షోభ అనుభవించి ప్రస్తుతం ఆ వృద్ధుడు పోలీసులను ఆశ్రయించాడు.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట శివారు దొడ్లగడ్డ గ్రామానికి చెందిన గుజ్జుల రాజిరెడ్డి అనే వృద్ధుడు తన కుమారుడు గుజ్జుల వినయ్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మన్నపేట శివారు దొడ్లగడ్డ గ్రామానికి చెందిన రాజిరెడ్డి 33 సంవత్సరాల క్రితం మైలారం గ్రామానికి చెందిన సుజాతను వివాహం చేసుకున్నాడు వారి ఇరువురి దాంపత్య జీవితంలో ఓ కుమార్తె కుమారుడు వినయ్ రెడ్డి జన్మించారు అనంతరం ఐదు సంవత్సరాల తర్వాత రాజిరెడ్డి అదే గ్రామానికి చెందిన మరో మహిళను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు ఈ ప్రేమ వివాహం సైతం మొదటి భార్య సుజాతను ఒప్పించే పెళ్లి చేసుకుని దాదాపు అందరూ కలిసి 25 సంవత్సరాల పాటు ఒకే ఇంట్లో సంసార జీవితాన్ని గడిపారు. రెండో వివాహం చేసుకున్న యశోదకు సైతం ఓ కుమార్తె జన్మించింది. ఈ రకంగా అందరు అన్యోన్యంగా ఉంటూ పిల్లలు పెరిగి పెద్దయ్యే వరకు ఎంతో ఆనందంగా ఉన్నారు. కానీ వినయ్ రెడ్డి పెరిగి పెద్దయ్యాక తన తండ్రి పట్ల కర్కశత్వాన్ని ప్రదర్శించాడు. రాజిరెడ్డికి తన తాతల కాలం నుండి వస్తున్న దాదాపు 15 ఎకరాల భూమిని కాజయాలని తన తల్లి సుజాతతో కలిసి పక్కా ప్లాన్ రచించాడు. ఈ మేరకు పెద్ద కుమార్తె శ్రావణి పెండ్లి పూర్తయిన తర్వాత నా తండ్రిని బెదిరించి చంపేస్తానని చెప్పి చెప్పినట్టు వినకపోతే చిన్న కుమార్తెను చిన్న భార్యను సైతం చంపేస్తానని బెదిరించాడు. భూమి మొత్తం తన పేరిట చేయాలని వేధింపులకు దిగాడు. దీంతో తన చిన్న భార్యకు తెలియకుండా కొడుకు చంపేస్తా అనడంతో భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. వినయ్ రెడ్డి పేరున భూమి కాగానే రాజీరెడ్డిని , రాజీరెడ్డి తల్లి వనమ్మను రెండో భార్యను యశోదను, కుమార్తెను ఇంట్లో నుండి 2022 లో బయటకు పంపించాడు. కొడుకు భయంతో ఎన్ని రోజులపాటు భయపడిన ఆ తండ్రి , తన తల్లి అంత్యక్రియల కోసం రెండు నెలల క్రితం ఇంటికి వెళితే అవమానించి ఇంట్లో శవాన్ని వేయనీయకుండా బయట నుండే కార్యక్రమాలు చేయడంపై రాజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశాడు. చుట్టుప్రక్కల ప్రజలు అందరూ వచ్చి నచ్చ చెప్పిన తర్వాత కార్యక్రమాలు చేసుకున్నారు కానీ ఇంట్లోకి మాత్రం రానివ్వలేదు దీంతో మదనపడిన రాజిరెడ్డి ఎలాగైనా తన కుమారుడికి బుద్ధి చెప్పారని నిర్ణయించుకున్నాడు ఈ మేరకు వర్ధన్నపేట పోలీసులను వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2005 రెవెన్యూ చట్టం ప్రకారం తన బాగోవులు తన భార్య బాగోగులు చూసుకొని తన కుమారుడు వినయ్ రెడ్డి పట్ల చర్యలు తీసుకోవాలని తనను బెదిరించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమి పట్టా పాస్బుక్ రద్దుచేసి తనపై చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాడు కుమారుడి పట్ల రక్షణ కల్పించాలని ఇటు పోలీసులను తనకు రెవెన్యూ చట్టం ప్రకారం తన భూమి తనకు చెందాలని వినతి పత్రాలు అందజేశాడు. తన తదనంతరం చట్ట ప్రకారం తన వారసులకు తన కుటుంబ సభ్యులకు ఈ భూమి చెందాలని అక్రమంగా బెదిరించి ఎక్కించుకున్న భూమిని అందరికీ చెందేలా చూడాలని కోరుతున్నాడు.

# రహదారుల విస్తరణకు అటవీ అనుమతులు మంజూరు చేయాలి...

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**

రహదారుల విస్తరణకు అవసరమైన అటవీ భూములకు అనుమతులు మంజూరు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అటవీ అనుమతులు మంజూరుపై అటవీ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలో పలు గ్రామాలకు మంజూరైన రహదారుల విస్తరణ, నూతన రహదారులకు నిర్మాణాలకు అటవీ భూములు కేటాయింపుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అటవీశాఖ మార్గదర్శకాల ప్రకారం నియోజక వర్గంలో మంజూరైన రహదారులు విస్తరణ, నూతన రహదారుల నిర్మాణానికి అటవీశాఖ భూములు కేటాయింపు చేయాలని కోరారు. రహదారుల విస్తరణ ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, రహదారుల విస్తరణ వల్ల అభివృద్ధితో పాటు ట్రాఫిక్ సమస్యలు సైతం తొలగిపోయి, ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతగానే దోహదపడుతాయని తెలిపారు. ప్రకృతిని రక్షించే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ రహదారుల విస్తరణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓ నవీన్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, నేషనల్ హైవే ఈ ఈ మనోహర్, పంచాయితిరాజ్ ఈ.ఈ వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**వైద్యులు-సిబ్బంది సమయపాలన పాటించాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

**పాలకుర్తి, జనవరి 16 ప్రభాతవార్త :**

ప్రభుత్వం వైద్యానికి పెద్దపీటవేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా తగు ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. గురువారం జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోగల సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపీబ్లాక్ ను పరిశీలించి ఓపీ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఓపీ తదితర వివరాల రిజిస్టర్లును తనిఖీ చేసి, రిజిస్టర్లను సరైన విధంగా నిర్వహించాలన్నారు. రోగులకు వైద్యులు, నర్సులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు సక్రమంగా టెస్టులు నిర్వహించాలని, చికిత్స, మందులు సమయానికి అనుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అలసత్వం వహించరాదని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆరోగ్యకేంద్రంలో సరిపడా అన్నివసతులు, వైద్యపరికరాలు, ఔషధనిల్వలు ఉండేలా సరిచూసుకోవాలన్నారు. అదేవిధంగా ఆరోగ్యకేంద్రంలో అందిస్తున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు వైద్యశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ఔషధాలు సక్రమంగా అందిస్తున్నారా? అని ఆరా తీశారు. పౌష్టికాహారాన్ని సేవించాలని, మందులు సరిగా వేసుకోవాలని, జబ్బుపడితే ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, వెంటనే ఆసుపత్రికి వచ్చి, సరైన టెస్టులు చేయించుకొని, రోగానికి తగిన చికిత్స తీసుకోవాలని రోగులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ మల్లికార్జునరావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బయోటెక్నాలజీలో కిరణ్మయికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 16 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన జె.కిరణ్మయికి యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్‌ను ప్రకటించారు. డాక్టర్ కిరణ్మయి " స్టడీస్ ఆన్ క్యారెక్టరైజేషన్ అండ్ ఆంటీ మైక్రోబయాల్ యాక్టివిటీ ఆఫ్ ఆక్టినోమైసెట్స్ ఐసోలేటెడ్ ఫ్రమ్ రిజోస్పియర్ సాయిల్స్" అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య పోడేటి శ్రీనివాస్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. జమ్మికుంటకు చెందిన డాక్టర్ కిరణ్మయిని అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు అభినందించారు.

# చెన్నారావుపేటలో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం

**-కనిపించని మండల పార్టీ అధ్యక్షుడు**

**చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని బుదవారం రాత్రి ప్రారంభించారు. ప్రధాన రహదారి చెంతనే తొలిసారిగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ మేరకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ముఖ్యతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మరింత భలోపేతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు నాయకులు అంతా సమిష్టిగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

**-కనిపించని మండల పార్టీ అధ్యక్షుడు....**

మండలంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ఆ పార్టీలో చర్చనీయంశంగా మారింది. తొలి సారిగా ఏర్పాటు చేసిన కార్యాలయ ప్రారంభోత్సవానికి మండల పార్టీ అధ్యక్షుడు లేకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే నూతన మండల పార్టీ అధ్యక్షుడిగా దామెరుప్పుల శేఖర్ ఎన్నికయ్యారు. మండల స్థాయిలో ఎలాంటి కార్యక్రమం అయినా అధ్యక్షుని ఆధ్వర్యంలో కొనసాగాల్సి ఉంటుంది. అలాంటిది అధ్యక్షులు లేకుండా కార్యాలయం ప్రారంభం కావడం బిజెపిలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డట్లు అయిందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పుడిప్పుడే పార్టీ పటిష్టం అవుతున్న క్రమంలో ఇలా వ్యవహరించడం మంచిది కాదన్నారు. దీనిపై అదిష్టానం స్పందించి సమన్వయం చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, వనపర్తి మల్లయ్య, సంగెం శంకర్, ఎర్ర రాజు, దుంకదువ్వ రంజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమాన వేతనం చెల్లించేందుకు ప్రభుత్వాలు నిర్లక్ష్యంన: టి యు సి ఐ



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, గిగీది। (అనుబంధం) ఆధ్వర్యంలో ఈరోజు ఇల్లందు మున్సిపల్ కార్యాలయం సీతారామ టాకీస్ ఫిల్టర్ బెడ్ మున్సిపల్ మస్టర్ అడ్డాల వద్ద జరిగిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ 2వ మహాసభ ప్రచార కరపత్రాలు ఐదు ఆడ్డాలమీద ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయలేము కోర్టు తీర్పు ఇచ్చింది అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ప్రధానమంత్రి ముఖ్యమంత్రి రాగదేశాల కతీతంగా కులాల మతాలకతీతంగా చట్టాలను గౌరవిస్త మనీ కాపాడుతామని ప్రమాణం చేసిన వ్యక్తులు నేడు భారతదేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు 2016 అక్టోబర్ 17 నా పర్మినెంట్ పని ప్రదేశాలలో పని చేస్తున్నటువంటి పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులు ఒకే రకమైన పనులు చేస్తున్నప్పుడు ఒకే విధమైన వేతనం ఇవ్వాలని పనిలో తేడా లేనప్పుడు వేతనంలో తేడా ఎందుకని ముగ్గురు జడ్జిలు 108 పేజీల తీర్పునిస్తే దేశ ప్రధాని గానివ్వండి రాష్ట్రగత ముఖ్యమంత్రులు గానివ్వండి ఎందుకు పర్మినెంట్ చేయలేదని ప్రశ్నించారు. వీరి పరిపాలనకు వచ్చినప్పటికీ జీఎస్టీ సేల్ టాక్సీ టాక్సీల మీద ట్యాక్సీలు ముద్దు ముద్దు పేర్లు చెప్పి ఇవ్వాల పది రూపాయల వస్తువు 100 రూపాయలకు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అధిక ధరలకు హద్దు లేకుండా పోయిందని ఆపే వారే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనాలతో పని చేస్తున్న కార్మికులు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగకపోవడం వలన ఇవాళ పౌష్టిక ఆహారం తెచ్చి తినిపియాలేక కార్మికుల కుటుంబాల భార్య పిల్లలు రక్తహీనులుగా బలహీనులుగా పడుతున్నారు కదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఈ నెల 19న తెలంగాణ మున్సిపల్ రాష్ట్ర రెండవ మహాసభ మహబూబాబాద్ లో జరుగుతుందని ఈ మహాసభలో మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలంధర్ రెడ్డి వెంకన్న ఉమా సంధ్య వరలక్ష్మి నాగమణి, కుమార్ భారతి, భూలక్ష్మి, మీనా కృష్ణవేణి, ఫయాజ్ రాజేష్ గురునాథం, నందు, రాజమ్మ, పద్మ రాజు రఫీ రాజేష్ సంపత్ పాల్గొన్నారు




## విలీన సభ జయప్రదానికే తరలిరండి



**గుండాల, ప్రభాతవార్త :** జనవరి 18న కొత్తగూడెంలో జరుగు ఐఎఫ్టియు ల విలీన సభను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం గుండాల సెంటర్లో ఐఎఫ్టియు ల వీలీనసభ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణానికి, ఉద్యమ విస్తరణకు జనవరి 18న కొత్తగూడెంలో రెండు ఐఎఫ్టియులు విలీన మవుతున్నాయని అన్నారు. ఈ విలీన సభకు ఐఎఫ్టియు ల జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ, సాధినేని వెంకటేశ్వరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు బి. ప్రదీప్, పి. ప్రసాద్ ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగిస్తారని అన్నారు. అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు బానోత్ లాలు, మానాల ఉపేందర్, చింత నర్సన్న, గడ్డం నాగేష్, తాటి కృష్ణ, గుర్రం విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పథకాల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి



**ఇల్లందు, జనవరి 16, ప్రభాతవార్త:** పేదలకు అందించే సంక్షేమ పథకాలకు సంబంధించిన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డిఓ మధు అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలో పర్యటించిన అనంతరం తాహశిల్దార్ కార్యాలయంలో ఆయన అధికారులతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక సర్వేను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమే అందే విధంగా సర్వే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కోట రవికుమార్, అధికారులు ఉన్నారు.

## మోడల్ మార్కెట్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాప న



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** ఇల్లందు మున్సిపాలిటీ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మోడల్ మార్కెట్ ప్రహరీ గోడ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మోడల్ మార్కెట్ ప్రహరి గోడ నిర్మాణానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి రూ. 50 లక్షలను కేటాయించడం జరిగిందన్నారు. ప్రహరీ గోడ నిర్మాణ పనులను పూర్తి నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, సీఐ బత్తుల సత్యనారాయణ, ఏఈ శంకర్, వార్డు కౌన్సిలర్లు పాబోలు స్వాతి, అంకెపాక నవీన్ కుమార్, వారా రవి, నాయకులు చిల్లా శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, జనవరి 16, ప్రభాతవార్త:** వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ కొన్ని దశాబ్దాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్త దినపత్రిక యాజమాన్యం పాటుపడుతున్నదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ వార్తాపత్రిక అగ్రభాగాన ఉన్నదని కొనియాడారు. మున్ముందు కూడా వార్త దినపత్రిక యాజమాన్యం ఇదే వరవడిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, మున్నా, చిల్లా శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే



**ఇల్లందు, జనవరి 16, ప్రభాతవార్త:** మండలంలోని రాగబోయినగూడెంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతయ్ అన్నారు. క్రికెట్ తో పాటు గ్రామీణ క్రీడలైన కబడ్డీ, కోకో తదితర ఆటల పట్ల గ్రామీణ యువత శ్రద్ధ చూపాలన్నారు. ప్రథమ బహుమతిని కొత్త గుంపు యూత్, ద్వితీయ బహుమతిని తంగేళ్ల తండా యూత్ గెలుచుకున్నాయి. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, నాయకులు మండల రాము, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ఐ ఫ్ టీ యూ ల విలీన సభను జయప్రదం చేయం డి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** జనవరి 18న కొత్తగూడెంలో జరిగే ఐఎఫ్టియు ల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లందు పట్టణంలో మున్సిపల్ కార్మికుల మస్టర్ అడ్డాలవద్ద, పాత బస్టాండ్ సెంటర్లో బజార్ హమాలీల అడ్డావద్ద, జెకె సివిల్ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డావద్ద, రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికుల అడ్డావద్ద విస్తృతంగా ప్రచార మీటింగులు జరిగాయి. ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కుసారంగపాణి, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణానికి, విస్తరణకు ఐ ఎఫ్ టి యు లు జనవరి 18న కొత్తగూడెంలో విలీనం అవుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే భారీ ప్రదర్శనకు వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విలీనసభకు ఐఎఫ్టియు ల జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ, సాదినేని వెంకటేశ్వరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు బి. ప్రదీప్, పి. ప్రసాద్ హాజరై ప్రసంగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్, ఆదేర్ల అంజయ్య, మహేందర్ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# నాకు న్యాయం చేయండి...

**- తప్పుడు కేసులు పెడుతూ**

**మానసికంగా హింసకు గురి చేస్తున్నారు**

**- కానిస్టేబుల్ నుంచి నాకు ప్రాణహాని ఉంది**

**- విలేఖరుల సమావేశంలో బాధితుడు**

**సింగం విజయభాస్కర్**

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

అసలు నా తప్పేమి లేకపోయినా కానీ ఏకపక్షంగా వ్యవహరించి నాపై తప్పుడు కేసులు పెడుతూ నన్ను మానసికంగా హింసకు గురి చేస్తున్నారని, నాకు న్యాయం చేయాలని అశ్వాపురం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన సింగం విజయభాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కొత్తగూడెంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను కొత్తగూడెంలో సింగం అండ్ కో ట్యాక్స్ కన్సల్టెంట్స్ ప్రొప్రైటర్‌గా పనిచేస్తున్నానని, 2018 సంవత్సరంలో కొత్తగూడెం గాంధీకాలనీకి చెందిన ఓ మహిళ తమ కార్యాలయంలో అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరారని, 2022లో తన ఆఫీస్‌లో కస్టమర్ల నుంచి వచ్చే డబ్బులను సదరు మహిళ తన వ్యక్తిగత అవసరాలకు వాడుకుందని, అప్పుడు పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడి సదరు మహిళను ఆఫీస్‌కు రానివ్వలేదని అన్నారు. కొన్ని రోజుల తర్వాత తన దగ్గర ఏవో ఫోటోలు, వీడియోలు, మెసేజ్‌లు ఉన్నాయని సదరు మహిళ పాల్వంచలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సాయంతో తనను బ్లాక్‌మెయిల్ చేస్తూ మరలా ఆఫీస్‌కు రావడం జరిగిందని, కుటుంబ పరిస్థితుల రీత్యా తాను 2023 నుంచి తన ఆఫీస్‌కు సరిగా వెళ్లలేక పోయానని, అప్పటి నుంచి సదరు మహిళ మా కస్టమర్లకు తానే నా



భార్య అని చెప్తూ ఇతర ఉద్యోగులను కూడా ఇబ్బందులకు గురి చేసి ఆఫీస్‌కు రాకుండా చేస్తూ ఆఫీస్‌కు రావాల్సిన ఫీజు డబ్బుని తన వ్యక్తి రకరకాల బ్యాంకు ఖాతాలకు జమ చేయించుకుందన్నారు. మొత్తం రూ.31 లక్షలు ఉంటుందని, మరలా తిరిగి ఆ డబ్బుల్లో కొంత భాగం తనకు సహకరించిన కానిస్టేబుల్‌తో పాటు తన బందువులకు ఇచ్చేసిందని, తనను నిలువునా ముంచేశారన్నారు. తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని అన్నారు. ఇదేమిటని అడిగితే సదరు కానిస్టేబుల్ తనపై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ తనను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తనకు సదరు కానిస్టేబుల్ నుంచి ప్రాణహాని ఉందని, తనకు న్యాయం చేయాలని కోరాడు.

# భాగిర్తిపేటలో నాలుగు పథకాల అమలు సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్

*రేగొండ, జనవరి 16 ప్రభాతవార్త :*

ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు పథకాల సర్వేను భాగిర్తిపేట గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి ఎంపీడీవో వెంకటేశ్వరావు తో కలిసి పరిశీలించారు. గురువారం మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా నాలుగు పథకాల సర్వేను భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలలో డోర్ టు డోర్ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రైతు భరోసా మరియు రేషన్ కార్డులకు సంబంధించిన వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. అలాగే రైతు భరోసా



పథకం లో భాగంగా సేద్యం కు పనికి వచ్చే భూములను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నామని, నాలా కన్వర్షన్ ,గుట్టలు, సేద్యంకు వీలు కాని భూములను పరిగణనలోకి తీసుకోకపోవడం లేదని తెలిపారు. అలాగే ప్రజా పాలన దరఖాస్తులో ఎవరైతే రేషన్ కార్డుల కోసం టిక్ పెట్టుకొన్నారో వారి లిస్ట్ ఫైనల్ అయిందని ఫైనల్ లిస్ట్ లో వున్న వారి ఇంటి ఇంటి కి వెళ్లి వారి యొక్క ఆర్థిక స్థితిని అంచనా వేసి ఫైనల్ చేస్తామని తెలిపారు.గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రైతు భరోసా ,ఇందిరమ్మ ఇళ్ల ,రేషన్ కార్డులు ఈ నెల 20 వ తేది లోపు పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

*చిట్యాల, జనవరి 15 ప్రభాతవార్త:*

మండలంలోని కైలాపూర్ గ్రామ శివా రు శాంతినగర్ గ్రామానికి చెందిన ఒర్సు రాయమల్లు అనే వ్యక్తి భూమి ఇతరులు ఆక్రమించారనే మనస్థాపానికి గురై క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన ఒర్సు రాజమల్లు తన ఇంటి స్థలాన్ని అదే గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్ సంపంగి కొమురయ్య కు విక్రయించడం జరిగిందని తెలిపారు. కొమురయ్య చదును చేసుకున్న భూమిని అక్రమంగా ఆక్రమించుకొని అమ్ముకోవడంతో మనస్థాపానికి గురైన కొమురయ్య క్రిమిసంహారక మందులు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. చికిత్స పొందుతూ ఎంజీఎం లో గురువారం మృతి చెందినట్లు ఎస్సై చెప్పారు. మృతుడి కుమారుడు ఒర్సు బిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు .

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సాంబమూర్తి

*భూపాలపల్లి టౌన్, జనవరి 16, ప్రభాతవార్త:*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలువురు ఎస్ఐల బదిలీలు కాగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా మచ్చ. సాంబమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో ఘనపురం మరియు సిసిఎస్ ఎస్సైగా జయశంకర్ జిల్లాలో విధులు నిర్వహించారు. ఆయనను పలువురు రాజకీయ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

*కాళేశ్వరం, జనవరి 16, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉచిత రక్తదాన శిబిరాన్ని వైద్యులు ఏర్పాటు చేశారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. వారికి వైద్యులు అభినందనలు తెలుపుతూ ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక యువత, ప్రజలు పాల్గొన్నారు.

## పత్తి మిల్లులో అగ్ని ప్రమాదం



*కాటారం, జనవరి 16, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మీనాక్షి కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్ పత్తి మిల్లులో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సుమారు రూ.కోటి 50 లక్షల రూపాయల విలువగల పత్తి దగ్ధం అయినట్టు సమాచారం.ఈ ప్రమాదంలో కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న యాజమాన్యం.ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ ద్వారా అయిందా..లేదా మరే ఇతర కారణాలవల్ల అయిందా అనేది తెలియాల్సింది. సంఘటన స్థలానికి కాటారం సీఐ ఈ. నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌లు చేరుకొని విచారణ చేపడుతున్నారు.

## గ్రామాలలో సర్వే అధికారులతో సహకరించాలి

*గార్ల, జనవరి16 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా అందించేందుకు భూముల సర్వేపై అధికారులతో సహకరించాలని తహశీల్దార్ రవీందర్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధి బుద్దారం గ్రామపంచాయితీలో వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రైతుల భూముల సర్వేను చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ విధివిధానాలతో భూముల సర్వేను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రైతు భరోసా అమలు చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో అధికారులు చేపట్టే సర్వేలో వివరాలు తెలిపి సహకరించాలని ఆయన కోరారు.




## పూసుకుంట, కట్కూరు గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్





*దమ్మపేట, జనవరి 16, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పూసుకుంట, కట్కూరు గ్రామాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యటించారు. ఈ నేపథ్యంలో రెండు గ్రామాల కొండరెడ్ల ఆవాసాలను కలెక్టర్ ముమ్మరంగా పర్యటించి ప్రజలతో మాట్లాడారు. కొండరెడ్ల జీవన విధానం, వారి అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను అక్కడ గిరిజనులతో మాట్లాడి తెలుసుకున్నారు. వ్యవసాయ సాగు చేస్తున్న పంటల వివరాలు ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. కొండరెడ్ల అభివృద్ధికి, వారి జీవన స్థితిగతులు మెరుగు పర్చడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర అంశాలపై పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల క్షేత్ర సందర్శన




*దమ్మపేట, జనవరి 16, ప్రభాతవార్త:*

రైతుభరోసా అమలులో భాగంగా సాగులో ఉన్న వ్యవసాయ భూములను గుర్తించేందుకు గాను అధికారులు గురువారం క్షేత్ర సందర్శన ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మొద్దులగూడెం, గణేష్‌పాడు, గున్నేపల్లి, ఆర్లపెంట, పూసుకుంట, జగ్గారం, బాలరాజుగూడెం రెవెన్యూ గ్రామాలలో సందర్శించి రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుండి ఈనెల 18వ తేదీ వరకూ సాగులో ఉన్న భూములను గుర్తించేందుకు ఈ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ 1 వెంకటేశ్వర్లు, ఆర్ 2 వీరాస్వామి, ఎఇఓలు వినోద్, కేశవరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

*అశ్వారావుపేట రూరల్, జనవరి 16 ప్రభాతవార్త:*



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి పర్యటన వివరాలు తెలిపారు. శుక్రవారం అశ్వారావుపేట మండలంలోని కొత్తకావిడగుండ్లలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించనున్నారు. కోయరంగాపురంలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, అనంతారం గ్రామంలో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వేదాంతపురం, కేశవప్పగూడెం, గుర్రాలచెరువు గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే జారె ప్రారంభించనున్నారని కావున ఈ పర్యటనలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మండలాల షటిల్ బ్యాడ్మింటల్ పోటీలు ముగింపు

కారేపల్లి, జనవరి16 (ప్రభాతవార్త): సంక్రాంతి సందర్భంగా జీవన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న మూడు మండలాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం రాత్రి రైల్వే స్టేషన్ రోడ్ లోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఫైనల్ మ్యాచ్ తో ముగిశాయి. సంక్రాంతి సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఆదాయ పన్ను అధికారి లావుడియా జీవన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో సింగరేణి, కామేపల్లి, ఇల్లందు మండలాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో మూడు మండలాల నుంచి సుమారు 25 జట్లు తలపడ్డాయి. ఫైనల్ లో కామేపల్లి జట్టు కెప్టెన్ మేఘ వర్షిత్, యశ్వంత్, కారేపల్లి జట్టు కెప్టెన్ షేక్ అమీర్ పాషా, కాకాటి సాయి జట్ల మధ్య జరగగా మూడు సెట్లు మ్యాచులు 21 తో కామేపల్లి నాయుడు టీం ప్రథమ స్థానం కైవసం చేసుకుంది, ద్వితీయ స్థానం కారేపల్లికి చెందిన అమీర్ టీం కైవసం చేసుకుంది. విజేతలకు



లావుడియా జీవన్ లాల్ ప్రధాన అనుచరుడు అజ్మీర వీరన్న చేతుల మీదుగా బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా మ్యాచ్ ప్రారంభానికి ముందు లావుడియా జీవన్ లాల్ వీడియోకాల్ లో యువకులకు సందేశం తెలియజేశారు. యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలనే ఉద్దేశంతో చేసిన చిన్నపాటి ప్రయత్నానికి తనవంతుగా సహాయపడినందుకు సంతోషంగా ఉందన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి షీల్డ్, 5016, ద్వితీయ బహుమతి షీల్డ్, 3016 రూపాయాలను అందజేశారు. టోర్నీ మొత్తంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు మెగా వర్షిత్ కు ఉత్తమ ప్రతిభ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అజ్మీర వీరన్న మాట్లాడుతూ నేడు సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మైదానంలో క్రీడలు కనుమరుగవుతున్నాయని భవిష్యత్తు తరాలకు ఇది ఎంత మాత్రం సరైనది కాదన్నారు. టోర్నీ నిర్వహించాలనే సంకల్పం చేసిన కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఇలానే టోర్నీలో నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అజ్మీరా వీరన్న, సురేందర్ మనియర్, మేదరి టోనీ, ఎండి అనీఫ్, నరేష్, గంగారబోయిన మురళి, శ్యామ్, నిర్వాహక కమిటీ సభ్యులు జూపల్లి రాము, జూపల్లి అశోక్, దామెర్ల నాగరాజు, సాతునూరి జన్ వెస్లీ, షేక్ మహబూబ్, గజ్జెల సంపత్, అద్దంకి విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థినితో సహా పలువురికి ఆర్థిక సాయం

వైరా, జనవరి16,(ప్రభాతవార్త): వైరా గ్రేట్ విజన్ క్లబ్ వైరా లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్‌ల అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వైరా సాయిబాబా మందిరంలో గురువారం ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతుల ఏకైక కుమార్తె డాక్టర్ కాపా లోహిత జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ చదువుతున్న అష్టగుర్తికి చెందిన విద్యార్థిని కొమ్మోజి శ్రావణికి ఆర్థిక సాయం అందించారు. తదుపరి అనారోగ్యంతో బాధపడుతున్న మంతెన రాణికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని డాక్టర్ కాపా




మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరాలోని రెండు క్లబ్‌లు కూడా సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాయని, అనేకమంది విద్యార్థిని, విద్యార్థులపై చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరూ సేవా గుణాన్ని అలవరచుకోవాలని పేదలను నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. అనంతరం క్లబ్‌ల సభ్యుల మధ్య కేక్‌లు కట్ చేసి డాక్టర్ లోహితకు సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్లబ్‌ల సభ్యుల మధ్య కేక్‌లు కట్ చేసి డాక్టర్ లోహితకు సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్‌చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, కిషన్‌రాయి, చెరుకూరి శ్రీనివాసరావు, మీల్స్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త అల్లుళ్లకు వివిధ రకాల పిండి వంటలతో విందు



వైరా, జనవరి16,(ప్రభాతవార్త): తడికమళ్ళ దుర్గారావు, జ్యోతి దంపతులు తమ కొత్త అల్లుడికి 365 రకాల వంటలతో విందు భోజనం ఏర్పాటు చేశారు. గత ఏడాది ఆగస్ట్‌లో వీరి కుమార్తె అమృత భవ్యశ్రీకి వైరాకు చెందిన భరత్‌సాయికి ఇచ్చి వివాహం చేశారు. తొలి సంక్రాంతి కావడంతో అల్లుడిని పండుగకు ఆహ్వానించి 365రకాలు వివిధ రకాల పిండి వంటలు వడ్డించి విందు భోజనం పెట్టి ఆనందింపజేశారు. తమ అల్లుడికి వివిధ రకాల పిండి వంటలతో మర్యాదలు చేయడం ఆనందాన్ని ఇచ్చిందని దంపతులు తెలిపారు. అదేవిధంగా నంబూరు రామారావు శ్రీదేవి దంపతుల అల్లుడు మట్టా శ్రీహర్షకుమార్తె రాగ సృజనకు వైరాలో 108 రకాల పిండి వంటకాలతో సంక్రాంతి విందు భోజనం ఏర్పాటు చేసి వారిని సంతోషపరిచారు. ఈ సందర్భంగా నంబూరు రామారావు, శ్రీదేవి దంపతులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు అల్లుడు కూతురిని ఆనందపరిచేందుకు వివిధ రకాల వంటలు తయారు చేయడం జరిగిందని తెలిపారు. అందరికి ముక్కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాల అమలు విధానంపై క్షేత్రస్థాయి విచారణ



మహాముత్తారం / కాళేశ్వరం, జనవరి 16, (ప్రభాతవార్త): ప్రభుత్వ పథకాల అమలు విధానంపై క్షేత్రస్థాయిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదన కలెక్టర్ అశోక్ కుమార్ క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం, మహాముత్తారం గ్రామ పంచాయతీలలో రైతు భరోసా, రేషన్ కార్డుల విచారణ క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల పరిశీలన, రైతు భరోసా పథకం అమలు, మరియు మహాముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పలు కార్యాచరణల అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీలో పథకాల అమలు పరిస్థితులపై అవగాహన కల్పించారు. ఈ పరిశీలనలో పథకాల అమలు విధానం, లబ్ధిదారుల సమస్యలు, మరియు అధికారుల నుంచి వచ్చిన నివేదికలను పరిశీలించి, తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రేషన్ కార్డు లబ్ధిదారుల పరిశీల నపరిశీలన అనంతరం కలెక్టర్కు నివేది క

కారేపల్లి జనవరి 16 (ప్రభాతవార్త)



సింగరేణి మండలం లో గల 41 గ్రామపంచాయతీలలో రేషన్ కార్డుల లబ్ధిదారుల పరిశీలన సర్వే గురువారం నిర్వహించారు. రెండు రోజులపాటు పంచాయతీ కార్యదర్శుల పరిశీలనానంతరం జిల్లా అధికారులకు నివేదిక పంపనున్నారు . సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా కనుగుణంగా మండల పరిధిలోని. కొత్త తండా గ్రామపంచాయతీ లో 12 మంది దరఖాస్తు చేసుకున్న వారికి పంచాయతీ కార్యదర్శి ఎం హరినాయక్ సర్వే నిర్వహించారు మండలంలో గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే లో 1813 మంది రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తుదారుల పరిశీలన రెండు రోజులపాటు కొనసాగనుంది. రేషన్ కార్డుల గుర్చి ఎంపీడీవో జి సురేందర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన ఆయా గ్రామ పంచాయతీలలో నిర్వహించే గ్రామ సభలో ఆమోదం పొందిన తరువాత కలెక్టర్కు నివేదిక పంపనున్నారు . ప్రభుత్వం ఈనెల26వ తేదీన లాంచనప్రాయంగా రేషన్ కార్డుల జారి ప్రారంభించనున్నట్టు తెలిపారు. ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాల అనుగుణంగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు పంపేందుకు తల్లిదండ్రుల అంగీకారం



వైరా, జనవరి16,(ప్రభాతవార్త): వైరా మండలంలోని నారపనేనిపల్లి పాఠశాల విషయమై కలెక్టర్ ఖమ్మం, అదనపు కలెక్టర్ ఏపిఎల్‌బి సూచనల ప్రకారం జిల్లా విద్యాశాఖ అధికారి వైరా మండలంలోని నారపనేనిపల్లి గ్రామాన్ని సందర్శించి పాఠశాల వయసు కలిగిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి గ్రామంలో మన పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన నిర్వహించుకోవడం జరుగుతుందని మన పాఠశాలకు రావడం వలన ప్రభుత్వం కల్పించేటువంటి సౌకర్యాలను ఉచితంగా పొందడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన జరుగుతుందని, కావున తల్లిదండ్రులందరూ కూడా తమ పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఒకా పాఠశాల అభివృద్ధికి అలాగే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాల్సిందిగా వివరించడం జరిగిందని ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. దీంతో గ్రామంలోని తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించి ఆర్థికంగా నష్టపోయే బదులు గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు పంపేందుకు సుముఖత వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు స్థానిక మండల విద్యాశాఖ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

*పెనుబల్లి, జనవరి 16, ప్రభాతవార్త*

ఇందిరా మహిళా శక్తి ద్వారా ఋణాలు పొందిన ప్రతి మహిళ కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని వీయం. బంజర, పెనుబల్లిలో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసుకున్న పలు కుటీర పరిశ్రమలను ఆయన ప్రారంభించారు. మండలంలో నాలుగు టైలరింగ్ షాప్‌లు, కోమలీ స్వీట్‌షాప్ దగ్గర ఎంఎస్. బ్యూటీ పార్లర్, రెడీమేడ్ షాప్, ఓ ఫోటో స్టూడియోను మహిళా లబ్దిదారులతో కలిసి కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టైలరింగ్ షాప్‌లో కలెక్టర్ స్వయంగా కుట్టు మిషన్‌పై కూర్చుని బట్టలకు కుట్టు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఋణాలు



పొంది స్వయంగా ఉపాధి పొందుతున్న మహిళలను వ్యాపార లాభ నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా వ్యాపార పరికరాలు అవసరం అయితే ఋణాలను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు లబ్ది చేకూరేలా తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి



ద్వారా ఋణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. ఋణాలు పొందిన మహిళలు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా బలపడాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, ఐకెపి ఎపిఎం జ్యోతి, ప్రసన్న, సీసీలు పాల్గొన్నారు.

## లంకాసాగర్ పీహెచ్‌సిను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కళావతి

*పెనుబల్లి, జనవరి 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లంకాసాగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ డ్రగ్ స్టోర్, వాక్సిన్ స్టోరేజ్ రూం, ఇన్ పేషెంట్ వార్డు, ల్యాబ్‌ను పరిశీలించారు. అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేసి స్టాఫ్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని



ఆరోగ్య సేవలు, కార్యక్రమాలు రోగులకు అందేలా చూడాలని, పీహెచ్‌సిని అన్ని కార్యక్రమాల్లో జిల్లాలో ముందు ఉంచాలని ఈ సందర్భంగా లంకాసాగర్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో



డిపిఓ దుర్గా, సాంబశివరెడ్డి, సీహెచ్‌ఓ పూలమ్మ, పిహెచ్‌ఎ సుగుణ, పిహెచ్‌సి స్టాఫ్ సూపర్‌వైజర్లు తదితరులున్నారు.

## మాజీ ప్రజాప్రతినిధులను పరామర్శించిన మంత్రి తుమ్మల

*కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. లింగాల గ్రామంలో మట్టూరి భద్రయ్య, కట్టా పుల్లయ్యలను, ఎర్రబోయినపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో సాయిన్ని అప్పారావు మృతిచెందగా వారి కుటుంబాన్ని తుమ్మల పరామర్శించి, నివాళులర్పించారు. అనంతరం చంద్రుపట్ల గ్రామంలో వల్లభనేని భద్రయ్యలను తుమ్మల పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రుపట్ల, లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలతో మాట్లాడుతుండగా తుమ్మల అభివృద్ధిని తలుచుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రుపట్ల హెల్త్ సెంటర్‌ని



చెన్నూరు పిహెచ్‌సి నుంచి కల్లూరు పిహెచ్‌సికి మార్చమని స్థానిక ప్రజలు కోరడంతో పాటు చంద్రుపట్ల స్కూల్‌కి అదనపు గదులు కావాలని కోరగా వెంటనే డిహెచ్‌ఎంఓతో పాటు డిఈఓకి ఫోన్ చేసి చంద్రుపట్ల హెల్త్ సెంటర్‌ని కల్లూరు పిహెచ్‌సికి మార్చమని చెప్పడంతో పాటు చంద్రుపట్ల స్కూల్‌కి అదనపు గదులు కేటాయించే విషయంపై ఎమ్మెల్యేతో చర్చించి



అదనపు గదులు కేటాయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, పోట్రు సత్యం, దిరిశాల నరసింహారావు, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుపట్ల కొత్త ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంగా ఏర్పాటు చేయాలి

**- మంత్రి తుమ్మలను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా**

*కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, పరిసర గ్రామాలైన రఘునాథ బంజర్, రఘునాథగూడెం, వాత్యానాయక్ తండాలను కలుపుతూ నూతనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో ఆ గ్రామాల ప్రజల విన్నపం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో పలు మార్లు చంద్రుపట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి ఈ విషయమై వినతిపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే చొరవతో భవిష్యత్తులో చంద్రుపట్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంం ఏర్పాటు చేయడానికి



కృషిచేస్తున్న ఎమ్మెల్యేకు, మంత్రికి, స్థానిక కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్‌కు చంద్రుపట్ల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఆలయ నిర్మాణానికి రూ18,116 లు విరాళం



*సత్తుపల్లి 16 ప్రభాత్ వార్త*

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి 7వ వీధిలో నిర్మాణం జరుగుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నిర్మాణానికి జె.వి.ఆర్ ఓసిలో పనిచేస్తున్న ఆపరేటర్ తర్మణి రాంబాబు భార్య పద్మ కుమార్తెలు శివ హర్షిత అశ్విత రూ 18,116 లు ఆలయ కమిటీకి గురువారం అందజేశారు. వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా ముందుకు వచ్చి విరాళం అందించిన వారి కుటుంబాన్ని స్వామివారి సల్లగా చూడాలని దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కమిటీ ట్రస్ట్ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ దేవాలయ నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వరరావు దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రంతో వారిని సత్కరించడం జరిగింది.

## కిష్టారం లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*సత్తుపల్లి జనవరి 16 ప్రభాత వార్త*

సత్తుపల్లి మండలం కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ పాఠశాలలో19992000 లలో చదివిన బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు దాదాపు పాతిక సంవత్సరాల తర్వాత అపూర్వ కలయికతో అందరూ ఒకరినొకరు ఆ లింగం వేసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. ఈ బ్యాచ్ కి చెందిన విద్యార్థిని విద్యార్థులు నూటికి నూరు శాతం హాజరై వీరిలో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ మరికొందరు రాజకీయ రంగంలో రాణిస్తూ ఉండటం తదితరు ఒకరు నొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తాము చదివి ఈ స్థాయికి వచ్చినందుకు పాఠశాల ను మరింత అభివృద్ధిలోకి తీసుకురావాలని అందరూ ఒక్కటై స్కూలుకు శాశ్వతనిధికి, ఇప్పటిస్కూలు పిల్లల అభివృద్ధికి కొంత పండు కలెక్ట్ చేసి పాఠశాల నిర్వహా కులకు అందజేయాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. పూర్వ అధ్యాపకులు సలీం,అనంత చార్యులు, శ్రీనివాసులు, పూర్వ విద్యార్థులను అభినందించారు. అంతరం పూర్వ విద్యార్థులు గురువులను సన్మానించారు.

## సర్వేను తనిఖీ చేసిన ఆర్డిఓ

*కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త*



మండలంలో జరుగుతున్న నాలుగు పథకాల సర్వేను గురువారం కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర తనిఖీ చేశారు. బత్తులపల్లిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల సర్వే నేపథ్యంలో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సర్వే అధికారులకు ఆర్డిఓ రాజేంద్ర సూచించారు.

# సంక్షేమ పథకాల సర్వేను పారదర్శకంగా,పకడ్బందిగా పూర్తి చేయాలి

## -జిల్లా అడిషనల్ కలక్టర్ పి.శ్రీజ వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళ సర్వే ప్రక్రియను అధికారులు, పారదర్శకంగా, పకడ్బందిగా పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలక్టర్ పి.శ్రీజ వెల్లడించారు. ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియ గురువారం నేలకొండపల్లి, కొత్తకొత్తూరు గ్రామాలలో ప్రారంభమైంది. ఆయా గ్రామాలలో జరుగుతున్న సర్వేను జిల్లా అడిషనల్ కలక్టర్ పి.శ్రీజ సందర్శించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, ఆధేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా అడిషనల్ కలక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ రైతు భరోసా క్రింద ప్రభుత్వం ఎకరానికి ఏడాదికి రూ.12వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ విషయంలో సంభందిత ఆరై, ఏఇవోలు క్షేత్రస్ధాయిలో పర్యటించి వ్యవసాయ



సాగు భూములను, వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి గ్రామాల వారిగా పాసుబక్‌లను విభజించాలని చెప్పారు. ఈ సర్వేను ఈ నెల 18వ తేదీ లోగా పూర్తి చేయాలని ఆమె చెప్పారు. 20వ తేదీ నుంచి గ్రామసభల ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారుల వివరాలను వెల్లడించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 21,22వ తేదీలలో మండల తహసీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు రీవెరిఫై చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంభందించి ఏడాదికి రూ.12వేలు రెండు విడతలుగా ప్రభుత్వం అందచేస్తుందన్నారు. ఉపాధి హామీ జాబ్‌కార్డు ఉండి భూమి లేకుండా గడచిన ఏడాదిలో కనీసం 20రోజులు ఉపాధి హామీ పనులు చేసిన వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు



అర్హులౌతారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల ఎంపికను సకాలంలో పూర్తి చేయాలన్నారు. గత కులగణన సర్వే సందర్భంగా రేషన్‌కార్డు లేదని చెప్పిన వారిలో నేలకొండపల్లి మండల వ్యాప్తంగా 1723 మందిని అర్హులుగా గుర్తించారు. ఈ నాలుగు పథకాల సర్వేలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి సకాలంలో సర్వం సిద్ధం చేయాలని చెప్పారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్, డిఐవో రవికుమార్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఎంపిడివో యం.యర్రయ్య, ఎంపివో శివ, ఆరైలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## మద్దులపల్లి సహకార సంఘంగా ఏర్పాటు చేయాలి

*ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :*



ది. ఆంధ్రా బ్యాంకు కర్షక సేవా సహకార సంఘం టేకులపల్లి బ్యాంకు కింద ఉన్న ఖమ్మం రూరల్ మండలం లోని పలు గ్రామాలను విడదీసి మద్దులపల్లి నూతన సహకార సంఘం గా ఏర్పాటు చేయాలని మద్దులపల్లి గ్రామము లో అన్ని పార్టీల నాయకుల సంతకాల సేకరణ చేపట్టి అందరి ఆమోదం తో దీదీవీ ని కలసి వినతి పత్రం అందచేసిన కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, అంబటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం బహిరంగసభను విజయవంతం చేయండి



*కూసుమంచి, జనవరి 16 (ప్రభాతవార్త) :*

సీపీఎం రాష్ట్ర బహిరంగసభను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు అన్నారు. గురువారం కూసుమంచి మండలకేంద్రంలోని పద్మారెడ్డి భవన్‌లో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సంగారెడ్డిలో ఈ నెల 25,26 తేదీలలో జరుగు మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రైతులు కూలీలు సమస్త జనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతూ పరిష్కారం దిశగా పోరాటాలు చేస్తూ పోరాడుతున్న సీపీఎం పార్టీని ఆదరించాలని కోరారు. పార్టీ కార్యకర్తలు ప్రజలవద్దకు వస్తున్న సందర్భంలో ఆర్థికంగా, హార్థికంగా సహాయసహకారాలు అందించాలని, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లెల సన్మాతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గసభ్యులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, మూడు గన్యానాయక్, శీలం గురుమూర్తి, కేవీపీఎస్ జిల్లానాయకులు బాపట్ల సత్యనారాయణ, కందుల బాబు, మునగాల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## 'రైతు భరోసా' సర్వే ప్రారంభం

### సాగేతర భూములు తనిఖీచేసిన తహసీల్దార్ కరుణ శ్రీ



*కూసుమంచి, జనవరి 16 (ప్రభాతవాంర్త)*

: సాగుచేసే భూమికే రైతు భరోసా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సాగేతర భూమి సర్వేను మండల తహసీల్దార్ కరుణ శ్రీ ప్రారంభించారు. గురువారం జీళ్లచెరువు గ్రామంలో మండలానికి నోడల్ అధికారిగా ఉన్న తహసీల్దార్ కరుణ శ్రీ వ్యవసాయశాఖ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి తనిఖీ చేశారు. గ్రామంలో రహదారి పక్కనే ఉన్న రైస్‌మిల్, వెంచర్లు, సిమెంట్ పైప్‌ల పరిశ్రమలు, జిన్నింగ్ మిల్, కోళ్లఫారం తదితర భూములను పరిశీలించారు. అనంతరం భూముల యజమానులతో మాట్లాడారు. ఆన్‌లైన్‌లో సర్వే వివరాలు పరిశీలించారు. రెవెన్యూ గ్రామంలో ఉన్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేయాలని, సర్వే పారదర్శకంగా చేయాలని సిబ్బందికి సూచించారు. కచ్చితంగా ఈ ఏడాది సాగు చేస్తున్న భూములకు, సాగు చేయనిభూములకు ప్రభుత్వం రైతుభరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, సర్వేయర్ నందిలాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంజయ్య,పుల్లయ్య,శ్రీనివాస్, ఉపేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డుల రీ సర్వే ప్రారంభం



*కూసుమంచి, జనవరి 16 (ప్రభాతవార్త) :*

తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన రేషన్‌కార్డుల రీ సర్వేను జీళ్లచెరువు గ్రామంలో తహసీల్దార్ కరుణశ్రీ ప్రారంభించారు. గురువారం జీళ్లచెరువు గ్రామంలో ఈ సర్వేను ప్రారంభించారు. నేటినుంచి ప్రభుత్వం సర్వేచేయాలని సూచించిందని, కరుణశ్రీ తెలిపారు. గ్రామంలోని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రేషన్‌కార్డులకోసం లబ్ధిదారుల ఎంపిక సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వంనుంచి లబ్ధిదారుల లిస్టు ఇప్పటికే ప్రతిగ్రామానికి పంపడం జరిగిందని తెలిపారు. ఆ లిస్టును రీ సర్వే చేయాలని అన్ని గ్రామాల కార్యదర్శులకు చెప్పడం జరిగిందని తెలిపారు. రీ సర్వే పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులతో కలిసి సర్వే చేపడుతున్నామని తెలిపారు. పంచాయతీల కార్యదర్శులు చాలా జాగ్రత్తగా సర్వే చేపట్టి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, బెజవాడ శ్రీకాంత్, సిబ్బంది రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థకు చేరిన కామేపల్లి పశువైద్యశాల

## అవస్థలు పడుతున్న రైతులు, సిబ్బంది నూతన భవనం మంజూరు చేసి నిర్మించాలి

*కామేపల్లి, జనవరి 16 ప్రభాత వార్త :*

మండల కేంద్రమైన కామేపల్లి లోని ప్రభుత్వ పశు వైద్యశాల శిథిలావస్థకు చేరింది.వైద్యశాల నిర్మించి కొన్ని దశాబ్దాలు గడుస్తుండటంతో శిధిలావస్థకు చేరి ప్రమాదభరితంగా ఉంది. స్లాబ్



దెబ్బతిని పెచ్చులు సైతం ఊడి పడుతున్నాయి. దీంతో రైతులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వము, సంబంధిత ఉన్నతాధికారులు పరిశీలించి తక్షణమే శిధిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మించి ఇక్కట్లును నివారించాలని కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి మాజీ సర్పంచ్ రాయల లక్ష్మయ్య గురువారం కోరారు. అదేవిధం గా వైద్యశాల సమగ్ర అభివృద్ధికి, సిబ్బందికి, రైతులకు మెరుగైన మోలిక సదుపాయాల కల్పనకు, పశువులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సర్కారు చేయూతనివ్వాలని ఆయన కోరారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

*మహాముత్తారం, జనవరి 16, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని గండికామారం గ్రామపంచాయతీలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ అంగోత్ తిరుపతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతాదారులకు కలుగు ప్రయోజనాలు గురించి మరియు ప్రతి ఒక్కరికి సామాజిక భద్రత పథకాలు అయిన పిఎమ్ ఎస్బి వై ,పీఎంజేజేబివై ,ఏపీవై లాంటి పథకాలు అందరూ కలిగి ఉండాలని, సైబర్ క్రైం బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిఎఫ్ఎల్ కౌన్సిలర్ మారగోని రాజేష్ మరియు సీఏ శ్రీమాన్ పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య నిత్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో నిత్య కళ్యాణ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి రామయ్యకు సుప్రభాత సేవ ఆరాధన, సేవా కాలం,నిత్య బలిహరణ మరియునిత్య హోమాలు నిర్వహించారు అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన నిత్య కళ్యాణ మండపంఅయిన బేడా మండపంలో వుంచి ముందుగా విశ్వక్సేన ఆరాధన పుణ్య వచనం చేశారు. అనంతరం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛరణలు నడుమ రామయ్యకు నిత్య కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు నిత్య కళ్యాణం లో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ద లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు

## పద్ధతి మార్చుకోండి లేకపోతే కఠిన చర్యలు

**విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించం**

**వేంసూర్ తహసిల్దార్**

**కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

వేంసూర్, జనవరి 16 ప్రభాతవార్త.



వేంసూర్ తహసిల్దార్ కార్యాలయం పై వస్తున్న ఫిర్యాదులు నేపథ్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ గురువారం ఆకస్మిక తనిఖీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల తాసిల్దారు పై కార్యాలయ సిబ్బందిపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని నేపథ్యంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ అధికారులకు ముచ్చె మటలు పట్టించాయి. ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్ హెచ్చరించారు. కార్యాలయం ఆవరణలో ఉన్నరైతులు ఎందుకు వచ్చారు అని అడగ్గా తాము ఉదయమే రిజిస్ట్రేషన్లకు వచ్చామని అనగా ఇప్పటివరకు ఎందుకు పని చేయకుండా ఉంచారని సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్ని పని కోసం వచ్చినప్పుడు వెంటనే చేసి పంపించాలని ఇలాంటి విషయాల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆయన అధికారులకు సూచించారు. కార్యాలయంలో ప్రజల నుంచి సర్టిఫికెట్లో ఇవ్వట్లేదని రిజిస్ట్రేషన్లు చేయట్లేదని తదితర వాటి గురించి తరచూ ఫిర్యాదులు అందుతున్నాయని ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఫిర్యాదులు వస్తే ఎవర్ని సహించేది లేదని కలెక్టర్ సిబ్బందిని హెచ్చరించారు. జిల్లాలో ఏ మండలం నుంచి రాని ఫిర్యాదులు ఒక్క వేంసూర్ నుంచి వస్తున్నాయని కార్యాలయానికి వచ్చే ప్రజలకు సకాలంలో పనులు చేసి పంపించాలని ఎవరిని ఇబ్బంది పెట్టొద్దని కలెక్టర్ సిబ్బందికి చూపించారు. ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ :మండల కేంద్రమైన వేంసూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్ గురువారం సందర్శించారు. ఆస్పత్రిలోని డ్రగ్స్ నిల్వలు వినియోగం గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన రెస్పాన్స్ మర్యాదగా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయటానికి ఉన్నామని ఆలోచనతో పని చేయాలని పేషంట్లతో మర్యాదగా ఉండటం అవసరం అని కలెక్టర్ అన్నారు. ఆస్పత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర హాజరవ్వటం వీల్లేదని సిబ్బంది సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు. ఆస్పత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి ఎన్ని సాధారణ ఎన్ని సిజేరియన్ ఆపరేషన్ చేసింది అడిగి తెలుసుకున్నారు.ఎక్కువగా సాధారణ ప్రస్వాలు ప్రోత్సహించాలని ఆ దిశగా మొదటి నుంచే గర్భణీలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు కొరత ఉండటానికి వీలులేదని కలెక్టర్ అన్నారు. లేబరేటరీలను కూడా పరిశీలించి ఎన్ని రకాలు పరీక్షలు చేస్తున్నారు పరికరాలు ఉన్నాయా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో తాసిల్దార్ రాజు వైద్య అధికారులు డాక్టర్ కే ఇందు ప్రియాంక డాక్టర్ కె శ్రీవిద్య డాక్టరు ఎస్కే హసీనా సిబ్బంది ఉన్నారు.



### ఇవిఎం గోడౌన్ వద్ద

## పటిష్ట నిఘా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, జనవరి 16, ప్రభాత వార్త :



ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించా రు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలి ంచి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్లో వికలాంగుల హక్కుల చట్టం తక్షణమే అమలు

**కేంద్ర హోం శాఖ**

**కీలకమైన ఆదేశాలు జారీ**

క్రైమ్ ఖమ్మం జనవరి 16 ప్రభాతవార్త :



తల్లి గర్భం నుండి పుట్టుకతో అవయవ లోపంతో జన్మించి భూమ్మీద నివసిస్తున్న ప్రతి వికలాంగుడు సమాజంలో భారత పౌరుడే సకలాంగులు వికలాంగుల్ని కించపరిచిన వేధించిన అసభ్యకరంగా ప్రవర్తించిన అట్టి వారిపై దివ్యాంగుల చట్టం కీలక ఆదేశాలు జారీ చేసింది 2016 సెక్షన్ 92 పురస్కరించుకొని అవమానాలు మాన మర్యాదలకు భంగం కలిగించిన శిక్షాహర్వులు ఒకవేళ వారిపై పెత్తనం చేసిన గాయపరిచి మోసగించిన వాడుతున్న భావజాలంపై కఠిన చర్యలకుగురవుతారు కొన్ని సందర్భాల్లో సహాయ పరికరాన్ని ధ్వంసం చేసిన వాయికి సాక్ష్యదారలతో పని లేకుండా శిక్షింపబడుదురు ఆరు నెలల నుండి పది సంవత్సరాల జైలు శిక్ష తోపాటు భారీ జరిమానా కూడా విధించబడుతుంది ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలకమైన ఆదేశాలు జారీ చేసింది అన్ని పోలీస్ స్టేషన్లో వికలాంగుల చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని పేర్కొంది వికలాంగులు అన్ని రకాల వేధింపులు నుండి రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకతను ఉత్తరంలో వెలువరించింది పోలీస్ శిక్షణలో వికలాంగుల హక్కుల చట్టం సెక్షన్ కల్పించాలని స్పష్టమైన ఉత్తర్వులు విడుదల చేసింది కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులోచట్టం పగడ్బందీగా పక్కా ప్రణాళికతోఅమలు చేయాలని వివరించింది

## ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేత

**ఆరోగ్యశ్రీ బిల్లులు విడుదల**

**చేయాలని వైద్యుల డిమాండ్**

**సమ్మెలో ఆరోగ్యశ్రీ సేవల ఆసుపత్రులు**

**పండగ అనంతరం ఇబ్బంది పడుతున్న జనం**

ఖమ్మం, జనవరి 16 ప్రభాత వార్త:



ఆనాటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య శ్రీ సేవలు నేడు అనేక అవాంతరాలను ఎదుర్కొంటుంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1200 కోట్లు ఆరోగ్యశ్రీ ద్వారా నెట్వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయాల్సి ఉంది. 12 నెలలుగా ఈ హెచ్ ఎస్, జే హెచ్ ఎస్ బిల్లులు విడుదల చేయకుండా తీవ్రత జాప్యం చేస్తూ ఉండటంతో ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల నిర్వాహకులు వైద్య సేవలు అందించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నెట్వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ ఇప్పటికే అనేక దఫాలుగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లింది. బాకీ పడిన సొమ్ము వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకపోవడంతో ఈనెల 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు రాష్ట్రవ్యాప్తంగా నిలిపివేస్తామని ప్రభుత్వానికి తెలియజేశారు. పండగ సెలవులు రావడంతో ఈ సమ్మె కొంత స్తబ్దతగా కొనసాగుతూ వచ్చింది. సంక్రాంతి సెలవులు ముగియడంతో రోగులు పెద్ద ఎత్తున ఆస్పత్రులకు వచ్చి వైద్య సేవలు పొందెందుకు ప్రయత్నం చేస్తుండగా అందుకు ఆస్పత్రుల నిర్వాహకులు ఆరోగ్యశ్రీ సేవలను వైద్యులు నిరాకరిస్తున్నట్లు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ సేవలకు చెందిన ఆసుపత్రిలో రోగులతో కిటికీటలాడుతున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రులు సమ్మెకు దిగడంతో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమ్మె చేయటం లేదని కొన్ని ఆస్పత్రులు పైకి చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆరోగ్యశ్రీ సేవలు నిరాకరిస్తున్నారు.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులో తీసుకొచ్చినప్పటికీ, ప్రస్తుతం అదే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలపై అంతగా శ్రద్ధ చూపబడవు పలు విమర్శలకు తావిస్తుందని రోగులు వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రతి రోజు ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం తీసుకుంటున్న నేపథ్యంలో ఒకసారిగా ఈ సేవలకు నిలుపుదల చేయటం వల్ల నిరుపేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నెట్వర్క్ ఆస్పత్రుల సమస్యలు పరిష్కరించటం ఉత్తమం మార్గంగా ఉంది.

సబ్ఎడిటర్లు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు అనుభవం కలిగిన
సబ్ఎడిటర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364